"ఆల్విన్" రిఫ్రిజిరేటర్లు శీఘ్రమునుండి దొరుకును
6.25 c.ft రూ. 1500
4.4 c.ft రూ. 1090
9 c.ft రూ. 1850
(పన్నులు అదనం)
"యస్ కే ఎన్" సిలిండర్ మరియు 1 & 1½ టన్నుల కెపాసిటీలలో "యునూబరీ" వాయువులు అద్దె రెడీస్టాకు నుండి దొరుకును. పెద్దలు వాళ్లకు మా వద్ద దొరుకును. మరిన్నిటికు మా ప్రత్యేక ప్రోస్ నెం. 498.
డిస్ట్రిబ్యూటర్స్:- పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్, (H.O.) రాజగోపాలాచారి వీధి, విజయవాడ-2.
బ్రాంచీలు:- గుంటూరు, నెల్లూరు మరియు కాకినాడ.

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1128 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 53 సంచిక 17

మదరాసు సోమవారం 18-4-1966 ★★ THE ANDHRA PATRIKA 6 పుటలు 10 పైసలు (విమానంద్వారా 14 పైసలు)

కవిరాజ్ యస్.యన్.సేన్ & కంపెనీ, కలకత్తా నెంచేతయారుచేయబడిన ప్రశస్తమైన
వాతనిర్వాణ
సంధివాతము, వాతనొప్పులు, ఉదుదేషము, మూత్రదోషము, మెడలగువాటిని నివారించుటకు పనికివచ్చేది
కవిరాజ్ యస్.యన్.సేన్ & కంపెనీ, కలకత్తా
ఆంధ్ర, మైసూరు రాష్ట్రములకు సోలేజెంట్సు: ఆర్మీ ట్రేడింగ్ బిజినెస్ పి.బి.నెం. 116, విజయవాడ-1.

వ్యవసాయోత్పత్తులు పెరిగినప్పుడే ధరలు తగ్గడం సాధ్యం

ఆర్థికమంత్రి ప్రకటన: ప్రభుత్వం అవలంబిస్తున్న చర్యల వివరణ

మద్రాసు, ఏప్రిల్ 17 :

వస్తువుల ధరలు తగ్గాలంటే ఉత్పత్తి, ముఖ్యంగా వ్యవసాయోత్పత్తి అధికంగావాలనీ, అందుకు ప్రధానంగా కావలసిన రసాయనిక ఎరువుల ఉత్పత్తి పెంపొందించుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ శచీన్ చౌదరి చెప్పారు.

ఇవాళ మధ్యాహ్నం రిజర్వు బ్యాంకులో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, దీనితో పాటుగా నదీలోయ ప్రాజెక్టులు, భూగర్భజల వినియోగంద్వారా ఇరిగేషన్ సౌకర్యాలు పెంపొందించుటకు పరిశీలన జరుగుతున్నదిట్లు ఆర్థికమంత్రి తెలియజేశారు.

ధరల పెరుగుదలను అరికట్టుటకు తీసుకుంటున్న చర్యలు వివరిస్తూ, కంట్రోళ్లు కేవలం తాత్కాలిక చర్య అని అన్నారు.

"మన దేశం వ్యవసాయ ప్రధానమైన దేశం. ఆర్థిక వ్యవస్థ అంతా వ్యవసాయంపైన ఆధారపడివుంది. అందువలన వ్యవసాయోత్పత్తిని పెంపొందించుటకు యోచించవలసివుంది. దిగుమతులతోబాటు అందుకు కూడా కృషి జరుగుతోంది. దేశానికి కావలసిన రసాయనిక ఎరువులను ఉత్పత్తిచేసే కారాఖానను పుష్టించుటకు యత్నిస్తున్నాం. మూడు వాలుగేండ్లలో ఎరువుల విషయంలో స్వయం సమృద్ధిని సాధించవచ్చును" అని శ్రీ శచీన్ చౌదురి అన్నారు.

ధరలను తగ్గించే మార్గాలనుగూర్చి వివిధ వర్గాలవారి సలహాను కోరుతున్నట్లు, ఆచరణయోగ్యమైన సలహాలను ప్రభుత్వం అర్థంతరంగా పరిశీలించగలదని ఆయన అన్నారు.

"రోగం నయం అయింది మందు" అని ఎవరైనా సలహా ఇవ్వవచ్చని చెప్పారు.

"ధరలు తక్కువగా ఉండాలంటే ఉత్పత్తి ధర తక్కువగా ఉండాలి అందుకు వ్యవసాయదారులు అంగీకరించరు. ఇకపోతే పంపిణీలో ధరాలను తీసివేసి ప్రభుత్వమే ఆ పని చేయాలి. అందుకు ప్రజలు ఎంతవరకు అంగీకరిస్తారో పరిశీలించవలసిన విషయం జీవితావసర వస్తువు పంపిణీ ప్రభుత్వపరంగా జరిగిందంటే ఆ ప్రభుత్వానికి విపరీతాధికారం వుంటేగాని సాగదు. అందుకు ప్రజలు హర్షించాలి." అని కేంద్ర ఆర్థికమంత్రి చెప్పారు

వర్తమాన దేశాలలో ఈ పరిస్థితి తప్పదనీ, పంటలు చెడిపోవడం వలన పాకిస్తాన్‌తో యుద్ధంవల్ల చాలా ధన విదేశీ సహాయం పోవడం వలన ధరలు పెరిగాయని ఆర్థికమంత్రి అన్నారు.

ప్రభుత్వ వారు తీసుకుంటున్న చర్యల ద్వారాద్వారా ధరలు తగ్గవచ్చని శ్రీ శచీన్ చౌదరి ఆశాభావ వ్యక్తం చేశారు.

ప్రణాళికా కాలంలో దేశీ సహాయం విషయమై మాట్లాడుతూ ఈ సందర్భమున మన ఆవసరాలను గూర్చి విశదం చేయుటకు ప్రణాళికా శాఖమంత్రి శ్రీ నెహతా అనేరికా వెడుతున్నట్లు తెలియజేశారు.

రాష్ట్రాలచే వోటరు డ్రాఫ్టులుగూర్చి మాట్లాడుతూ, ఈ సందర్భమున రాష్ట్ర మంత్రులతో చర్చలవల్ల కొంతవరకు పరిస్థితి చక్కబడిందని ఆర్థికమంత్రి అన్నారు. అయితే ఆ పరిస్థితులవల్ల వోటరుడ్రాఫ్టు తీయవలసిన అవసరం కలుగుతుందని, అంతవరకూ దాని వసూలుకు ఏర్పాట్లు ఉండవని ఆయన చెప్పారు.

పంచదార స్టాటరీలకు పరవతి పొర్యాలను సరళంచేసి వున్నట్లు శ్రీ శచీన్ చౌదరి అన్నారు.

ఎరువుల పరిశ్రమలో ప్రభుత్వానికి తక్కువ భాగస్వామ్యానికి అంగీకరించడం వలన ఇబ్బంది ఏమీ ఉండదనీ, భారత ప్రభుత్వంవారి పారిశ్రామిక విధానంలో మార్పు ఏమీ లేదని ఆర్థికమంత్రి చెప్పారు.

పరవతి నిర్బంధాలవలన ఎగుమతి వ్యాపారం దెబ్బ తినలేదనీ, ఎగుమతి వ్యాపారమునకు ప్రభుత్వం అనేక రకాలుగా ప్రోత్సాహిస్తున్నట్లు శ్రీ శచీన్ చౌదరి చెప్పారు.

దిగుమతుల విధానమును సరళము చేయనున్నట్లు కూడా కేంద్ర ఆర్థిక మంత్రి సూచించారు.

చతుర్థ ప్రణాళికలో విద్యకు 1260 కోట్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 : తృతీయ ప్రణాళికలో విద్యకు వేసుకున్న లక్ష్యాలను అధిగమించటం జరిగింది. చతుర్థ ప్రణాళికలో విద్యాకార్యక్రమాలకు రు 1,260 కోట్లను కేటాయించటానికి నిర్ణయించారు.

కొన్ని స్థాయిలలో విద్య కార్యక్రమాలను విస్తరించవలసిన అవసరాన్ని దృష్టిలో వుంచుకుంటూ విద్యాప్రమాణాలను అభివృద్ధి పరచటానికి ఈ కార్యక్రమాలను పుర్జీలించారు.

1965—66 సంవత్సరపు విద్యామంత్రిత్వశాఖ వార్షిక నివేదిక ననుసరించి ప్రాథమిక, మాధ్యమిక విద్యాదశల్లో బాలబాలికల సంఖ్యను ఎక్కువ చేయటానికి ఉద్భవత్నై నక్షి జరుగుతుందని తెలుస్తున్నది. తృతీయ ప్రణాళికాంతానికి ఈ వయస్సు వర్గాలలో బడిలో చేరిన బాలబాలికలు ప్రాథమిక విద్యాదశలో 78.5 శాతం, మాధ్యమిక విద్యాదశలో 32.4 శాతం వున్నారు. 1970—71 నాటికి ఇవి 93.1 శాతం, 47.4 శాతం చొప్పున పెరుగుతాయి.

1965—66 లో దేశంలోని పాఠశాలలు, కళాశాలల్లోని మొత్తం విద్యార్థుల సంఖ్య 69 లక్షలు. తతుర్థ ప్రణాళికలో సెకండరీ దశలో శాస్త్ర విద్యకు, వృత్తి విద్యకు, విభిన్న కోర్సులకు తగిన ప్రాధాన్యతను యిస్తారు. విశ్వవిద్యాలయ దశలో ఉన్నత విద్యాభ్యాసం వల్ల నిజంగా ఎవరైతే ప్రయోజనాన్ని పొందగలరో వారికి మాత్రమే ప్రవేశాన్ని పరిమితం చేస్తారని నివేదిక తెల్పింది.

చదువుకునే బాలురు, బాలికలు సంఖ్యల్లో కనబడుతున్న తేడాలను తొలంగించటానికి బాలికా విద్య విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. చతుర్థ ప్రణాళికలో ఆర్థికాభివృద్ధికి సంబంధించిన ఇతర కార్యక్రమాలతో విద్యా కార్యక్రమాలను సన్నిహితం చేయాలని సంకల్పించారు. అన్నిదశలలో కాయకష్టానికి విలువనిచ్చి ప్రాధాన్యం యిస్తారు.

అత్యవసర పరిస్థితి వల్ల నిధులు కొరవటంతో స్కాలర్‌షిప్‌ల సంఖ్యను త్గించవలసి వచ్చింది.

భారత విద్య వుద్యోగాల సృష్టికి రాష్ట్ర ప్రభుత్వాన్ని సూత్రప్రాయంగా అంగీకరించాయని నివేదిక తెల్పింది. ఈ సర్వేలో రెండు శాఖలు సామాన్య విద్య, సాంకేతిక

(6 వ కాలం చూడుడు)

మిజోజిల్లా: కేంద్రపాలిత ప్రాంతం చెయ్యాలని పటాస్కర్ ప్రత్యేకసూచన

షిల్లాంగ్, ఏప్రిల్ 17 : మిజో కొండ జిల్లాను అస్సాంనుంచి విడదీసి, కేంద్ర పాలిత ప్రాంతంగా చెయ్యాలని అస్సాం కొండ ప్రాంతాల కమిషన్ అధ్యక్షుడు శ్రీ పటాస్కర్ సూచించారని, ఈ సూచనను ఆయన ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి ప్రత్యేకంగా వ్రాసిన ఒక లేఖలో తెలియచేశారని తెలియవస్తున్నది.

అయితే ఆయన యీ సూచన చేసినట్లు ఇంకా ధృవపడలేదు. కాని అస్సాం కాంగ్రెస్ సంఘమువారు, అస్సాంలోని సభ్యులు కూడా యీ సూచన జరిగినట్లే భావించి, దానిని తీవ్రంగా విమర్శించడం జరుగుతున్నది. ప్రతిఘటించడం జరుగుతున్నది.

అస్సాం కొండప్రాంతాల కమిషన్ నివేదికను అందజేసినప్పుడు శ్రీ పటాస్కర్ దానితో సహా యే లేఖను కూడా అందజేశారని, ప్రధాన మంత్రికాగక, దేశీయాంగ మంత్రి శ్రీ నందాకు కూడా ఇటువంటి లేఖనే ఆయన పంపారని తెలుస్తున్నది.

మిజోజిల్లా గోళిక పరిస్థితి ఆ ప్రాంతం ప్రజల, రాజకీయ, ఆర్థిక యోగక్షేమాలు, వారి జాతిలక్షణం—ఇన్ని అంశాల ఆధారంగా ఆయన యీరకం సూచన చేసినట్లు పేర్కొనబడుతున్నది.

ఇందులో భౌగోళికస్థితి సంబంధించి ఇచ్చట కొన్ని విశేషాలు ఉన్నాయి. ఈ జిల్లా రెండు అంతర్జాతీయపు సరిహద్దులను ఆనుకొనివుంది. ఒకటి పాకిస్తాన్‌తో. రెండవది బర్మాతో. మిజోజాతి ప్రజలు ఈ సరిహద్దులకు రెండువైపులా ఉన్నారు. అందువల్ల పాకిస్తాన్‌నుంచి ఇచ్చటి తిరుగుబాటుదారులకు ఆయుధాదికాలు అందకుండా చూడాలంటే, ఇచ్చట కేంద్రానికి ప్రత్యేకమైన సంబంధం ఉండాలి.

మిజోజిల్లాకు ఆనుకొనివున్న మణిపూర్, త్రిపుర ప్రాంతాలు ఇప్పుడు కేంద్రపాలిత ప్రాంతాలుగా ఉన్నాయి. తమకు కూడా ఇటువంటి ఏర్పాటు అనుసరిస్తే ఎంతో బాగుంటుందని మిజోలు భావిస్తున్నారు. ఇప్పుడు ఈ జిల్లాను గనుక, కేంద్రపాలిత ప్రాంతంగా చేస్తే తమ ప్రాంతం ప్రత్యేకరాష్ట్రంగా ఉండాలని వాదిస్తున్న మిజోలకు కూడా సంతృప్తి కల్గుతుంది.

మిజోజిల్లాయే గనుక అసలు అది నుంచి కేంద్రంక్రింద ఉన్నట్లయితే, ఇప్పుడు అక్కడ జరిగిన అల్లర్లే అసలు జరిగిఉండేవి కావని కూడా శ్రీ పటాస్కర్ తమ లేఖలో వాదించినట్లు తెలుస్తున్నది.

పోతే శ్రీ పటాస్కర్ చేసినట్లు చెప్పబడుతున్న యీ సూచనలకు అస్సాం ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం అవాలోచితమైనదనీ, 'ఆమోదయోగ్యాలు'' గా లేవని అంటున్నది. ఈ సూచనలను రెండో జిల్లేపన లేకుండా తిరస్కరించవలసిన అవసరం ఉన్నదనికూడా ఈ రాష్ట్ర కాంగ్రెస్ సంఘం వాదిస్తున్నది.

అస్సాంనుంచి వాగ ప్రాంతాన్ని విడదీశారు, కాని, అందువల్ల ఆ సమస్య పరిష్కారం కాలేదు పరికదా, మరీ తీవ్రం అయింది అని వీరు అంటున్నారు.

ఒక రాష్ట్రాన్ని ఈవిధంగా చిన్నాభిన్నం చేయడంచేత రాజకీయము, ఆర్థికము అయిన సమస్యలు పరిష్కారంకావని, పరిపాలన లోపం సంయోజనము, ప్లానింగులో సంయోజనమువలన మాత్రమే ఇటువంటి సమస్యలు పరిష్కారం కాగలవని కూడా వీరు అంటున్నారు.

షేక్ అబ్దుల్లాను విడుదలచేయాలని జైప్రకాశ్

హనుమాన్‌గంజ, ఏప్రిల్ 17: షేక్ అబ్దుల్లాను, కాశ్మీరులో నిర్బంధంలోవున్న యితర రాజకీయ కైదీలను విడుదల చేయాలని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయన్ ప్రధానమంత్రికి సలహా యిచ్చారు.

విడుదల అయిన పిమ్మట షేక్ అబ్దుల్లా ఏమి చేస్తారో అనే భీతి కేంద్ర ప్రభుత్వానికి వున్నదనీ, వాస్తవానికి ఆత్మగౌరవం గల ఏ రాజకీయ నాయకుడూ తన భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్బంధంలో వుండి సూచించడం జరగదని ఆయన అన్నారు. మంచి ప్రవర్తనకు పూచీకత్తు యివ్వడం పైనే తన విముక్తి ఆధారపడి వున్నదని తెల్పిస్తే, అందుకు నుత రామూ అంగీకరించరని శ్రీ జయప్రకాశ్ అన్నారు.

భారత్ నుండి కాశ్మీరు విడిపోవాలనే సిద్ధాంతానికి ప్రభుత్వం ఎన్నడూ అంగీకరించదనే సత్యాన్ని షేక్ అబ్దుల్లా గ్రహిస్తారని శ్రీ జయప్రకాశ్ ఆశించారు.

జపాన్‌లో ధూమపానం

టోక్యో, ఏప్రిల్ 17: జపాన్‌లో వయోజనులైన మగవారిలో 81.8 శాతము స్త్రీలలో 15 శాతము సిగరెట్లు త్రాగుతున్నారు. ఇటీవల జరిగిన ఒక సర్వేలో ఈవిషయం ఇట్లా అని తేలింది.

తెనాలిసమీపంలో నూనెగనులు

పొలంలో బావిత్రవ్వుతుండగా

ఆచూకీ : సాంకేతికుల రాక

(స్వకీయ విలేఖరి) తెనాలి, ఏప్రిల్ 17 :

ఇక్కడకు ఐదుమైళ్లదూరంలో కూచిపూడి లాక్ ప్రాంతంవద్ద ఒక రైతు తన వరిపొలంలో బావిని త్రవ్విస్తుండగా భూగర్భంలో చమురు వున్నట్లు వాసన తగిలింది.

వెంటనే అధికారులకు కబురు వెళ్లింది. చమురు పరిశోధనల తాలూకు సాంకేతిక సిబ్బంది వచ్చి పని ప్రారంభించారు. గుడారాలు వేసుకుని 'డ్రిల్లింగ్' కార్యక్రమం మొదలుపెట్టారు.

త్వరలో ఒక చమురుపట్టణం ఇక్కడ అవతరించవచ్చుననుకొంటున్నారు. భూగర్భంలో వివిధస్థాయిలలో మట్టిని పైకితీసి పరీక్షిస్తున్నారు. దాదాపు 30 ఎకరాల మేర ప్రాంతంలో ఈ ప్రయోగాలు జరగవచ్చు. చమురు సంపద యిక్కడ అపారంగా వుండగలదని అనుకుంటున్నారు.

ఈ వార్త ఇక్కడ సంచలనం కలిగించింది. జనం చాలా ఆశలు పెట్టుకున్నారు.

చైనాలో కాశ్మీర్ భాగంగా పెకింగ్ కొత్తమ్యాపు !

సిక్కిం భూటాన్ లేకాక 'ఉజ్బెకిస్తాన్' కజకిస్తాన్‌లుకూడా చేర్చిందట

బెర్న్, ఏప్రిల్ 17 : పెకింగ్ విదేశీ భాషా సంస్థ ఇటీవల సిద్ధపరచి వాడుతున్న చైనామ్యాపులో కాశ్మీర్‌ను చైనాలో భాగంగా చూపించిందని ఇప్పుడే చైనానుంచి తిరిగి వచ్చిన తూర్పుబెర్న్ కమ్యూనిస్ట్ అధికారి తెలియజేశారు.

ఈ మ్యాపులో కాశ్మీర్ మాత్రమేకాక బూటాన్ మంగోలియా, నేపాల్, భూటాన్, బర్మా, సిక్కిం, ఇండో చైనా, కొరియా, సోవియట్ రిపబ్లిక్స్‌లోని కజక్‌స్తాన్, ఉజ్బెకిస్తాన్, సోవియట్ సైబీరియా దేశాలు చైనాలో భాగంగా చూపబడి ఉన్నాయట.

పెకింగ్ విదేశ భాషాసంస్థ ఉపాధ్యాయుణ్ణి తూర్పుబెర్న్ కమ్యూనిస్ట్ అధికారి ఈ విషయమై అడుగగా, ఆయన ఏమీ చెప్పలేకపోయాడట. చైనా ఉత్తరోత్తరా తను ఆక్రమించుకొనదలచిన ప్రాంతాలు ఇవి అనే దృష్టితో ఈ ప్రాంతాలను ఈ మ్యాపులో చైనా భాగాలుగా చూపినట్లు తోస్తున్నది. (వాషెన్)

సుచాసింగ్‌కు మళ్లీ రిమాండ్

లోహాట్, ఏప్రిల్ 17: కైలాస్ పాత్ కేసులో ప్రధాన నిందితుడు శ్రీ సుచాసింగ్‌ను మరో రెండు వారాలు రిమాండ్‌లో వుంచుతూ పిథోరాగఢ్ జుడిషియల్ మేజిస్ట్రేట్ ఉత్తర్వు చేశారు.

ఇది యిలా వుండగా యీ కేసు విచారణకు ప్రత్యేకంగా ఒక సెషన్సు జడ్జిని నియమించాలని రాష్ట్రప్రభుత్వం పంజాబ్ హైకోర్టుకు దరఖాస్తు పెట్టింది.

ఇద్దరు కెన్యా మంత్రులరాజీనామా

నైరోబి, ఏప్రిల్ 17: మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ ఒడింగా వర్గానికి సంబంధించిన యిద్దరు కెన్యా మంత్రులు తమ పదవులకు రాజీనామా యిచ్చారు.

వారు: శ్రీ ఒడింగా కార్యాలయంలో సహాయ మంత్రి శ్రీ ఎం. నై క్యాకి, ఆర్థికశాఖ సహాయ మంత్రి శ్రీ ఒకెల్లో ఒడిరంగోలు.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17: ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ యిప్పుడు ఎగుమతి మార్కెట్‌లో ప్రవేశించింది.

చంద్రుని చుట్టు ధార్మికశక్తి

మనుష్యులను పంపటానికి ఆటంకంకాదని వెల్లడి

మాస్కో, ఏప్రిల్ 17 : చంద్రమండల పరిసర ప్రాంతంలో ధార్మిక శక్తి ఉండటం వ్యోమ నౌకలలో చంద్రమండలానికి మనుష్యులను పంపించటానికి ఆటంకం కాదని 'లూనా—10' బిందచేసి సమాచారాన్ని బట్టి తెలుస్తున్నదని నిన్న మాస్కోలో ప్రకటించారు.

'లూనా—10' యాత్ర తాలూకు ప్రాథమిక ఫలితాలనుగూర్చి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, రష్యా శాస్త్ర అకాడమీ అధ్యక్షుడు ప్రొఫెసర్ మ్స్టిస్లావ్ కెల్డిష్ ఇప్పుడు మనుష్యులను పంపటం సాధ్యం కాదని ఆమె తెలియజేశారు.

ఈ విషయాన్ని తెల్పారు. చంద్రమండల పరిసరాల్లో పోస్టెక్, హోమ్స్టెడ్‌వంటి వ్యోమనౌకాలు (మనుష్యులు వెళ్లే వ్యోమనౌకాలు) విహరించటం సాధ్యమవుతుందని, కాని భూమండల వాతావరణంలోనుండి వ్యోమ నౌక దిగి రావటం అతికష్టమైన పనులలో ఒకటేఅని ఆయన చెపారు.

'కాస్మాస్' ఉపగ్రహంలో ధార్మిక మండలాల్లోనికి వెళ్లి వచ్చిన కుక్కలకు ధార్మిక శక్తి వల్ల ఎటువంటి అపాయం కలుగలేదని ఆయన తెల్పారు. కాని ఈ ప్రయోగంలో సుదీర్ఘమైన పరిశీలన అవసరమని, ధార్మికశక్తి కూడా ఎక్కువఅయ్యే అవకాశం ఉన్నదని ఆయన చెప్పారు.

'లూనా—10' చంద్రునికి ఉపగ్రహంగా తిరుగుతున్నది. దీనిని క్రిందికి తీసుకుని వచ్చే ఆలోచనలేదు 'లూ—10' ఆగేడు సంవత్సరాలపాటు అలా అంతరిక్షంలో ప్రదక్షిణలు చేస్తూనే ఉంటుంది అయితే అది క్రిందికి సమాచారాలను పంపించటం ఇంతకన్నా తక్కువే అంటుంది.

శాస్త్రీయపరిశోధనా ఫలితాలను ప్రజల అందుబాటుకు తేవాలి'

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఉద్ఘాటన:

ఉదయపూర్, ఏప్రిల్ 17 :

విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాలను లాబొరేటరీలలో బంధించి ఉంచటంకంటె వ్యవసాయక్షేత్రాలకు తీసుకొనిపోవటం అవసరమని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నొక్కి చెప్పారు.

ఉదయపూర్ విశ్వవిద్యాలయం లోక్‌అర్పణానికి శంకుస్థాపనచేస్తూ, ప్రధానమంత్రి ఈ విధంగా చెప్పారు. అమెరికా తోడ్పాటు సహాయాలతో స్థాపించిన ఏడు వ్యవసాయ విశ్వ విద్యాలయాల్లో ఉదయపూర్ విశ్వ విద్యాలయం ఒకటి.

భారతదేశం యీనాడు అభివృద్ధి కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నదని చెపుతూ, దీనికి విద్య అత్యవసరమనీ, విద్య లేకుండా పురోభివృద్ధి సాధ్యం కాదనీ ఆమె తెలియజేశారు.

ఎన్నో సాంకేతిక శాస్త్రాల ఫలితాలు జన సామాన్యానికి లభ్యమయ్యేటట్టు చర్యలు తీసుకొనవలసి ఉన్నదన్నారు.

వ్యవసాయం తదితర శాస్త్రాల అభ్యయనాన్ని ముందిన అనంతరం విద్యార్థులు ప్రభుత్వ సచివాలయ ఉద్యోగాలకు ఎగబడటం దురదృష్టకరమని ఆమె చెప్పారు. అట్లా చేయటంవల్ల నారు గడించినవిద్రానం అంతగా ఉపయోగంలోకి రాకుండాపోతున్నదన్నారు.

ఇప్పు పుచ్చుకునే విధానాన్ని భారతదేశం మొదటినుంచీ అనుసరిస్తున్నది. ఈ రోజున ఒక వ్యక్తిగాగ, జాతిగాని ఏకాకిగా జీవించటం సాధ్యపడదు. భారతదేశం విశ్వసిస్తున్న సహజీవన సిద్ధాంతానికి సహాయ సహకారాలు సహజధర్మాలు.

"ప్రజలు, యితర దేశాలను అనుభవం నుంచి నూతన విషయాలను గ్రహించటానికి యత్నించాలి. అట్లా గ్రహించిన దానికి తమ దేశంయొక్క శ్రేయోలాభాలకు ఉపయోగించాలి" అని ప్రధానమంత్రి సూచించారు.

ఇటీవల తమ అమెరికా యాత్రలో ప్రజలు చూపిన ప్రేమ, సుహృద్భావాలు తనను ముగ్ధురాలిని చేశాయన్నారు.

మన సమస్యలను చిక్కులను అందరూ గుర్తిస్తున్నారు. వీటాన్ని పరిష్కారం చేయవలసింది స్వదేశంలో మనమేనని ఆమె అన్నారు.

తాంబరంలో వింత ప్రేలుళ్లు: తమకు సంబంధంలేదని ఐ.ఏ.ఎఫ్ అధికార్ల వెల్లడి

మద్రాస్, ఏప్రిల్ 1 : తాంబరంలో ఇటీవల సంభవించిన ప్రేలుళ్ళకూ, తమకూ సంబంధంలేదనీ, ప్రభుత్వ అధికారులుగానీ, సివిలు అధికారులుగానీ ఇండియన్ ఎయిర్ ఫోర్సు క్యాంపుకు వచ్చి ఈ ప్రేలుళ్ళు అక్కడే జరిగాయేమో పరీక్షించుకోవచ్చనీ తాంబరం ఐ. ఎ. ఎస్. అధికారులు నేడు సూచించారు.

గత పదిహేను రోజులుగా తాంబరం చుట్టుప్రక్కల సంభవిస్తున్న ప్రేలుళ్లు క్యాంపుకు 5 నుండి 10 మైళ్ళ దూరంలో తాంబరం పండలూరుల మధ్య దక్షిణ దిశగా సంభవిస్తుండి ఉండాలని వీరు అభిప్రాయపడ్డారు.

ఈ ప్రేలుళ్ళతో తమకేమీ సంబంధం లేదని తాంబరం ఐ. ఏ. ఎస్. అధికారులు తమ ప్రధాన కార్యాలయానికి తెలియజేశారు. ఈ ప్రేలుళ్ళ ఫలితాలను గురించి తాము కూడ ఎంతో ఆదుర్దాతో ఉన్నామని వారు అన్నారు.

ప్రేలుడు కారణాలను గురించి దర్యాప్తు చేయవలసిందిగా ఐ. ఎ. ఎస్. అధికారులు ప్రభుత్వాన్ని, సివిలు సోలీసు అధికార్లనూ కోరారు.

తాంబరం మున్సిపాలిటీ అభ్యర్థనపై కొందరు భూగర్భశాస్త్రజ్ఞులు నిన్న తాంబరం వచ్చి చూచారు గాని వారేమీ చెప్పలేకపోయారు

ప్రేలుళ్ళతో తమకేమీ సంబంధంలేదని తిరిగి హామీ యిస్తూ తాంబరం ఐ. ఎ. ఎస్. అధికారులు తాంబరం మున్సిపాలిటీకి ఒకలేఖ వ్రాశారు. ఈ విషయంలో ప్రజలలో ఉన్న పొరపాటు అభిప్రాయాలను తొలగించవలసిందిగా, సివిలు అధికారులు దర్యాప్తును కోరవలసిందనికూడ వీరు ఈ లేఖలో తాంబరం మున్సిపాలిటీని కోరారు.

తాంబరంలో మళ్లీ భూకంపనాలు

మద్రాస్, ఏప్రిల్ 15: రెండురోజుల అనంతరం మళ్లా తాంబరంలో ప్రేలుడు ధ్వనులు వినబడినాయి. గురువారం సాయంత్రం 6—30 కు ఒకసారి, ఇవాళ నాలుగు సార్లు, రెండుసార్లు ఉదయం, దరిమిలా రెండుసార్లు ప్రేలుడు శబ్దాలు వినబడ్డాయి. ఆదివారం నాటికంటే ఉధృతం తక్కువగా ఉన్నా ఉదయం 11—30 లకు వినబడిందని అన్నిటికంటే ఎక్కువ శబ్దంతో వుంది.

ఈ ప్రేలుళ్లు గూర్చి తాము ఎల్సాండ్ ప్రకటన చేయజాలమనీ, "సెసిమోగ్రాఫ్"లో నమోదుఅయిందీ లేనిదీ చెప్పజాలమనీ మెటరియోలాజికల్ డిపార్టుమెంటు ప్రతినిధి చెప్పారు.

ఆ ప్రాంతంలోనే వుంటున్న మాజీ ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రేలుళ్లు ఐ. ఎ. ఎస్. కేంద్రం నుంచి వస్తున్నవనీ ఈ విషయమై ఈసారీ ఎయిర్ మార్షల్ అర్జున్‌సింగ్‌ను కలుసుకున్నప్పుడు మాటాడుతామని చెప్పారు.

ఈ ప్రేలుళ్ళతో తమకేమీ సంబంధం లేదని ఐ. ఎ. ఎస్ వారు అంటున్నారు.

దేశసమైక్యత: ముస్లింలపాత్ర

ఫఖరుద్దీన్ ఉద్బోధ

గయ, ఏప్రిల్ 17 : దేశసమైక్యతా కృషిలో భారత ముస్లింలు యితర వర్గాల వారితోపాటు, తీవ్రంగా కృషిచేయాలని కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తిమంత్రి శ్రీ ఫఖరుద్దీన్ అలీ అహ్మద్ ఉద్బోధించారు.

జమైయత్ ఉలేమా వార్షిక మహాసభలో ప్రసంగిస్తూ, యిటీవలి సంఘర్షణకాలంలో భారత్‌మతోత్రేకాన్ని రెచ్చగొట్టాలని పాకిస్తాన్ చేసిన ప్రయత్నాలు విఫలమైనాయనీ, హిందువులు, ముస్లింలు, సిక్కులు ఏకోన్ముఖంగా దేశరక్షణకు కంకణం గట్టుకొని పోరాడారనీ ఆయన అన్నారు.

భారత్‌లో లౌకిక వ్యవస్థకు ఆయనజోహార్లర్పించారు.

సభలో మాజీ మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ కూడా ప్రసంగించారు.

(4 వ కాలం తరువాయి)

ఇంజనులేని విమానంలో అద్భుత సాహసయాత్ర !

బొంబాయి, ఏప్రిల్ 16 : శాంతాక్రూజ్ విమానాశ్రయానికి చెందిన ఫ్లయిట్ అధికారి శ్రీ ఎం ఎస్ ఫుట్జీ పూనా నుండి 300 కిలోమీటర్లకుపైగా గ్లైడర్‌లో ప్రయాణంచేసి బెల్గాం చేరుకున్నారు. ఈ మహత్తర సాహస యాత్రానికి ఆయన గ్లైడింగ్‌లో 'డైమండ్‌పిన్' ను తెలుపుకున్నారు.

పర్వతమయమైన, మిట సల్లరు అనిగల పశ్చిమ కనుమలపై గ్లైడర్‌లో ఏ పైలట్ అయినా ప్రయాణం చేయటం ఇదే ప్రథమం.

శ్రీ ఫుట్జీ వయస్సు 46 సంవత్సరాలు. ఈయన పూనానుండి మధ్యాహ్నం 12—30 గంటలకు బయలుదేరి వాయువేగం 4—30 గం. కు చేరుకున్నారు. ఈ ప్రయాణంలో ఆయన 8000 అడుగుల ఎత్తున ప్రయాణం చేశారు. ఈ సాహస యాత్ర గత శుక్రవారం జరిగింది. గ్లైడర్ అంటే ఇంజనులేని విమానం. దీనిని వేరొక విమానం పైకి తీసుకొనివెళ్ళి అక్కడ నదిలో వెదుతుంది.

గ్లైడింగ్‌లో అనుక్షణం అవేకమంది బ్యాస్కిహీలు, సివిల్ ఏవియేషన్ అధికారులూ విమానాశ్రయంలో శ్రీ ఫుట్జీకి స్వాగతం ఇచ్చారు.

గ్లైడింగ్‌లో అంతర్జాతీయ బహుమతి అయిన 'గోల్డ్‌పిన్' ను తిలుపుకున్న ప్రథమ భారతీయుడు కూడా శ్రీ ఫుట్జీయే. ఈయన కీ బహుమతి 1960 లో లభించింది. 1962 లో ఆయన విమాన పోటీలలో పాల్గొనటానికి పాల్గొన్నారు.

రెండవ ప్రపంచయుద్ధ సమయంలో శ్రీ ఫుట్జీ సాహసోపేతమైన విమానయానాలు పల్సనందుకుగాను ఆయనకు గ్లైడింగ్ క్లబ్ బహుమతి లభించింది.

సింహళంలో అరెస్టులు

కొలంబో, ఏప్రిల్ 17 : రెండు జ్ఞాన సీమా దేశాలు విప్లవకారి అరెస్టు చేశారు. ప్రభుత్వంపై జరిగిన కుట్ర పన్నిందన్నది పురస్కరించుకొని యీ అరెస్టు జరిగినట్లు తెలుస్తున్నది.

రెండు జ్ఞాన సీహాధీలో, సింహళ మాజీ ప్రధాని శ్రీమతి బండారునాయకేను గట్టిగా సమర్థించేవారిలో ఒకరు.

ఈ సందర్భంలో సైన్యం తాలూకు మనుష్యులు సిర్గురు మాదా అరెస్టు చేయబడినారు. వీరిలో ఒకరు లెఫ్టినెంట్.

వీరుగాక మరో ఇద్దరు పౌరులను కూడా అరెస్టు చేశారు.

మరికొందరిని కూడా యీ సందర్భంలో అరెస్టుచేయనున్నారని తెలుస్తున్నది.

ఎత్తిపోతల పద్ధతి

నీటి పారుదల సౌకర్యాల కల్పనకు హంగరీ సహాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 : ఎత్తిపోతల పద్ధతి ఈ నీటిపారుదల సౌకర్యాలకు అవసరమైన యంత్ర పరికరాలను భారత్‌కు సమకూర్చడానికి హంగరీ ప్రభుత్వం తన సంసిద్ధతను వ్యక్తం చేసింది.

భారతదేశంలో అధికో

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

నోటిఫికేషన్

హైడల్ రిజర్వాయరులందు నీటిమట్టము తగ్గుటవలన తగినంత విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అగుటకు వీలులేనందుచేత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు తమ G. O. Ms. No. 420 P. W. D. తేది 9-3-66 గల ఉత్తర్వు ననుసరించి విద్యుచ్ఛక్తి వాడకమునకు కోత విధించిరి. పై G. O. ననుసరించి పట్టణ ప్రాంతముల కును, గ్రామ ప్రాంతములకును విద్యుత్ సప్లయిచేయు ఫీడర్లకు కొన్ని మార్పులు తెచ్చి వ్యవసాయమునకు మరియు ఇతర ముఖ్యమైనవానికి విద్యుత్ కనీసము దినములో అధికభాగము విరామము లేకుండా సప్లయి చేయవలసిన అవసరము యేర్పడినది.

విద్యుత్‌ను ఎక్కువ ఉపయోగకరముగా వాడుకొనుటకై ఫీడర్లను రెండు గ్రూపులుగా విభజించడమైనది. I గ్రూపు ఫీడర్ల ద్వారా విద్యుత్ సదయము 6-00 గం॥ల నుండి 8-00 గం॥ల వరకును మరియు సా॥ 4-30 గం॥ల నుండి 5-30 గం॥ల వరకును సప్లయి చేయబడదు. II గ్రూపు ఫీడర్ల ద్వారా విద్యుత్ ఉ॥ 8-00 గం॥ల నుండి 10-00 గం॥ల వరకును సా॥ 5-30 గం॥ల నుండి 6-30 గం॥ల వరకును సప్లయి చేయబడదు. ఈ రెండు పద్ధతులు ఆదివారము నుండి వారమున కొకపూట నూర్పు చేయబడుచుండును.

ఈ క్రింద తెలిపిన ప్రాంతాలలో విద్యుత్ ఈ క్రింద తెలిపిన వేళల్లో లభింపదు

(a) ఉ॥ 6 నుండి 8 గం॥ల వరకు మరియు సా॥ 4-30 నుండి 5-30 గం॥ల వరకు.

1. అనంతపూరు జిల్లా :

(1) 11 కె. వి. కనికల్ ఫీడర్ (రాయదుర్గ్ సబ్-స్టేషన్). కనికల్, మురుది, యెర్రగుంట్ల, గొల్లపల్లి, గలగల వగైరా, గ్రామాలు.

(2) 11 కె. వి. వజ్రకరూర్ ఫీడర్ (గుంతకల్లు సబ్-స్టేషన్). వజ్రకరూరు, గాదేకల్, విదపనకల్ వగైరా.

(3) 11 కె. వి. పామిడి ఫీడర్ (హిందూపూరు సబ్-స్టేషన్). పామిడి, శాంతి బిదానూర్ వగైరా.

(4) 11 కె. వి. మలుగూర్ ఫీడర్ (హిందూపూరు సబ్-స్టేషన్). మలుగూర్, కోట్‌నూర్, లేపాక్షి, కొడికొండ, కంచిసముద్రము వగైరా.

(5) 11 కె. వి. పెనుకొండ రూరల్ లైన్స్ (పెనుకొండ సబ్-స్టేషన్) బుక్కపట్నం, పుట్టపర్తి, సోమందపల్లి, గోరంట్ల వగైరా.

(6) 11 కె. వి. చియ్యేడు (అనంతపూరు-సబ్-స్టేషన్). చియ్యేడు, పులకుర్తి, బుక్కరాయసముద్రము, సిద్దరామపురం, ఇంజనీరింగ్ కాలేజి, గొండ్రెడ్డిపల్లి వగైరా॥

2. కర్నూలు జిల్లా :

(1) 11 కె. వి. రూరల్ ఫీడర్ (ఆదోని సబ్-స్టేషన్). కోళిగి, కుర్తాళం, హరివరం, బదివెహాలు వగైరా.

(2) 11 కె. వి. యెమ్మిగనూర్ రూరల్ లైన్స్ (యెమ్మిగనూర్ సబ్-స్టేషన్) గుడికల్, కాదివెల్ల, నాగలదిన్న, కల్‌జేకంటి, మంత్రాలయం వగైరా.

(3) 11 కె. వి. పత్తికొండ ఫీడర్ (గుంతకల్ సబ్-స్టేషన్). పత్తికొండ, వలకదొడ్డి, తుగ్గలి, మద్దికెర వగైరా.

(4) 11 కె. వి. యెమ్మిగనూర్ ఫీడర్ (కర్నూలు సబ్-స్టేషన్). గూడూరు, వర్క, నుంకేసుల, కోడుమూర్ వగైరా.

(5) 11 కె.వి.దోనె రూరల్ లైన్స్ (దోనె సబ్-స్టేషన్) వెల్‌దుర్తి, రామల్లకోట వగైరా॥.

(6) 11 కె. వి. నంద్యాల రూరల్ లైన్స్ (నంద్యాల సబ్-స్టేషన్). పిరివెల్ల, మహానంది, పాణ్యం వగైరా.

3. కడప జిల్లా :

(1) 11 కె. వి. ప్రొద్దుటూరు ఫీడర్ ((ప్రొద్దుటూరు సబ్-స్టేషన్) జమ్మలమడుగు, మరుగుడి, మైదుకూరు, కల్లూరు, ఓనిపెంట వగైరా.

(2) 11 కె. వి. కడప రూరల్ ఫీడర్ (కడప సబ్-స్టేషన్) చెన్నూరు, బద్వేలు, సిద్దవటం, ఊటుకూరు వగైరా.

(3) 11 కె. వి. రాజంపేట రూరల్ ఫీడర్ (రాజంపేట సబ్-స్టేషన్) వంటిమిట్ట, నందలూరు, ఊటుకూరు, దువ్వపల్లి, పుల్లంపేట వగైరా.

(b) ఉ॥ 8 గం. నుండి 10 వరకును సా॥ 5-30 గం. నుండి 6-30 వరకు

1. అనంతపూరు జిల్లా :

(1) 11 కె. వి. గుత్తి రూరల్ ఫీడర్ (గుత్తి సబ్-స్టేషన్) ప్యావలి, రాయలచెర్వు, యాడికి వగైరా.

(2) 11 కె. వి. తాడిపత్రి రూరల్ ఫీడర్ (తాడిపత్రి సబ్-స్టేషన్) చుక్కబూరు, ముచ్చుకోట, కొండాపురం, దత్తాపురం వగైరా.

(3) 11 కె. వి. మోడ ఫీడర్ (హిందూపూర్ సబ్-స్టేషన్) మోడ, చెర్లోపల్లి, కొడిగన్నపల్లి, పరిగి, కలిపి వగైరా.

(4) 11 కె.వి. ధర్మవరం రూరల్ ఫీడర్ (ధర్మవరం సబ్-స్టేషన్) కనగానపల్లి, పర్‌పాల, దాడితోట, బుట్టపల్లి వగైరా.

(5) 11 కె.వి. గార్లదిన్న (అనంతపూరు సబ్-స్టేషన్) గార్లదిన్న, పడియంపేట, తాటిచెర్ల వగైరా.

(6) 11 కె. వి. కల్లూరు రూరల్ ఫీడర్ (కల్లూరు సబ్-స్టేషన్) ఇల్లూరు, తరిమేల, ఎం. పి. ఆర్. ఫీడర్ వగైరా.

2. కర్నూలు జిల్లా.

(1) 11 కె. వి. ఆలూరు ఫీడర్ (గుంటకల్ సబ్-స్టేషన్). ఆలూరు, అన్వరి, జొహరాపురం, వామక్కల్ మొదలగునవి.

(2) 11 కె. వి. నందికొట్కూరు ఫీడర్ (కర్నూల్-సబ్ స్టేషన్). నందికొట్కూరు, ఆత్మకూరు, అలంపూరు, నర్సూరు, రుద్రగిరి, ఎల్. పాలూరు వగైరా.

(3) 11 కె. వి. బనగానపల్లి రూరల్ ఫీడర్ (బనగానపల్లి సబ్-స్టేషన్). జేజన్‌నర్స, చాగలమర్రి, పీక్, కోయిలకుంట్ల, సన్‌జమాలా, అళ్లగడ్డ వగైరా.

3. కడప జిల్లా :

(1) 11 కె. వి. కమలాపురం ఫీడర్ (ఎర్రగుంట్ల సబ్-స్టేషన్). కమలాపురం, గంగవరం, ముద్దనూరు, చౌలూరు వగైరా.

(2) 11 కె. వి. రాయచోటి రూరల్ లైన్స్ (రాయచోటి-సబ్ స్టేషన్). వీరబల్లి, పెద్దపీడు, మట్లి వగైరా.

(3) 11 కె. వి. కోడూరు రూరల్ లైన్స్ (కోడూరు సబ్-స్టేషన్). అనంతరాజపేట, బుడగుంటపల్లి, చిట్‌వేల్, నగరిపాడు వగైరా.

ఈ క్రింది ఫీడర్లకు ఈ క్రిందతెలిపిన వేళలలో విద్యుత్ సప్లయి ఉండదు

చిత్తూరు జిల్లా :

(a) ఉ॥ 5-30 నుండి 9-30 గం॥ల వరకు.

(1) 11 కె. వి. కుప్పెడు ఫీడర్ (పుత్తూరు సబ్-స్టేషన్). నారాయణవరం, కీలగార, కుప్పేడు వగైరా.

(2) 11 కె. వి. పాపానాయుడుపేట ఫీడర్ (రేణిగుంట సబ్-స్టేషన్). పాపానాయుడుపేట, మునలిపాడు, ముదుగులపాళెం వగైరా.

(3) 11 కె. వి. నరసింగపురం ఫీడర్ (చంద్రగిరి సబ్-స్టేషన్). రామపురం, దొండవాడ, ఆగరాల, రామిరెడ్డిపల్లి వగైరా.

(4) 11 కె. వి. సరకల్లు ఫీడర్ (అరగొండ సబ్-స్టేషన్). ఎర్రావారి, తెర్లోపల్లి, వత్రపల్లి, సరకల్లు వగైరా.

(5) 11 కె. వి. రూరల్-పాకాల (పాకాల సబ్-స్టేషన్). మొగరాల, కొత్తపేట, గంగిపెంట వగైరా.

(6) 11 కె. వి. మంగళాంపేట ఫీడర్ (చిన్నగొట్టిగల్లు సబ్-స్టేషన్). చిన్నగొట్టిగల్లు, లొంబిచర్ల, పుల్‌చర్ల, మంగళంపేట వగైరా.

(7) 11 కె. వి. వయలపాడు ఫీడర్ (కలికిరి సబ్-స్టేషన్). కొత్తపల్లి, జమ్మలపల్లి, మంచూరు, కురపర్తి, వయలపాడు.

(8) 11 కె. వి. క్రిష్ణపురం (వాగలాపురం సబ్-స్టేషన్). కాలనీపేరి, పీవగిరి, పురుల్‌పేట, ఆత్మూరు, పమ్మూరు, జగన్నాథపురం, క్రిష్ణపురం వగైరా.

(b) ఉ॥ 9-30 నుండి మ॥ 1-30 వరకు.

(1) 11 కె. వి. ముత్తుకూరు ఫీడర్ (అరగొండ సబ్-స్టేషన్). వల్లప్పరెడ్డిపల్లి, దేవికుప్పం, నల్లదన్‌గాడు, ముత్తుకూరు వగైరా.

(2) 11 కె.వి. పెనుమూరు ఫీడర్ (పాకాల సబ్-స్టేషన్). కొత్తకోట, పుత్తలపట్టు, పెనుమూరు, జక్కిదోణ వగైరా.

(3) 11 కె. వి. పీలేరు ఫీడర్ (కలికిరి సబ్-స్టేషన్). పత్రిగాడు, పీలేరు, రెడ్డివారిపల్లి, పాలమంద, నదం, వాకిగడ్డ వగైరా,

(4) 11 కె. వి. ఎం. కొత్తూర్ (పుత్తూర్ సబ్-స్టేషన్). నిండ్ర, నీలంబాకం, వేల్‌పడి, తిరుమలరాజకండ్రిగ, ఎం. కొత్తూర్.

(5) 11 కె.వి.కార్వేటినగర్ (రేణిగుంట సబ్-స్టేషన్). ఏర్పేడు, మాదమూల, అంగిమేడు వగైరా॥

(సి) మ॥ 2-30 సా॥ 6-30 వరకు.

(1) 11 కె. వి. తడుకపేట (పుత్తూరు సబ్-స్టేషన్).

(2) 11 కె. వి. దోర్నకంబాళా (చంద్రగిరి సబ్-స్టేషన్). రామపురం, మల్లయ్యపల్లి, దోర్నకంబాళా వగైరా.

(3) 11 కె. వి. తవణంపల్లి (అరగొండ సబ్-స్టేషన్). పుత్తూర్, తవణంపల్లి, రాటంపల్లి, కొత్తపల్లి.

(4) 11 కె. వి. దామలచెరువు (పాకాల సబ్-స్టేషన్). దామలచెరువు, పూడిపట్ల, బైలు, పాకల, ఈరల వగైరా.

(5) 11 కె. వి. చిత్తూర్ రూరల్ ఫీడర్ (చిత్తూరు సబ్-స్టేషన్). కరియంబాడి, వచ్చిరాళ్ల, యాదమర్రి, రంగసముద్రం, కట్టమంచి వగైరా.

(6) 11 కె. వి. చంద్రగిరి లోడ్స్ (చంద్రగిరి సబ్-స్టేషన్).

(7) వడమలపేట ఫీడర్: వడమలపేట, కదిరి మంగళం, పదిరేడు, తడుకు, బొమ్మరాజపురం, రామకృష్ణపురం.

గమనిక : చిత్తూరుజిల్లాయందు ఫీడర్ల మారకము ప్రతిదినము ఈ క్రింది ప్రకారము మార్పుచేయ పొందుచుండును. (1) a, b, c, (2) b,c,a,(3)c,a,b.

సూపరింటెండింగ్ యింజనీర్,
ఆపరేషన్ సర్కిల్, అనంతపూరు.

షార్ట్‌హాండు బుక్కులు-కీ-తో తెలుగు 3/, ఇంగ్లీషు 3/, హిందీ 3/, మూడున్ను 6/ పోస్టుఫీ. అడ్వాన్సు రు. 1/ పిడుగు శివరామయ్య, టీచరు, ఆదోని.

కృష్ణవేణి థియేటర్
(టి. నగర్ బస్ టెర్మినస్ ఎదురుగ)
22-4-66 శుక్రవారము మొదలు
'భక్త అంబరీష' (తెలుగు)
కాంతారావు, శ్రీరంజని నటించిన చిత్రం.
రోజూ 3 ప్రదర్శనములు

ప్రకటన

తెనాలి తాలూకా, గాజులంకశివారు నుగ్గునలంక కాపురస్తుడు నుగ్గున బసవయ్యగారి కుమారుడు వెంకటేశ్వర్లు తెలియజేయునది-: నా భార్య నుగ్గున నాగమ్మ నుగ్గున వెంకట్రాయులు కుమారుడు రామయ్యలును తీసుకొని ఉభయులు కలిసి నుమూరు సంవత్సరం క్రిందట వెళ్లిపోయినారు. ఆమె నడత చెడిపోయినందున ఆమెకు నాకు యెట్టి సంబంధం లేదని, ఆమెకు నాయందుగల హక్కు, అన్నియు నశించిపోయినవని తెలియచేయడమైనది. S. వెంకటేశ్వర్లు.

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ వారిచే ఈ క్రింద నుదహరించిన పనిచేయుటకు సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ఈ ఆఫీసునకు ది. 30-4-66 న 2 గం. లోపల చేరునట్లు పంపవలెను. అదేరోజు సా. 4 గంటలకు టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును.

పని వివరము : రిక్వా ట్రాలీ-2 (రెండు.)
ఎస్టిమేటు మొత్తము రు 1300.

ఇతర వివరములు ఈ ఆఫీసు పనివేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

శెక్రటరీ,
లోకల్ లైబ్రరీ అథారిటీ, కృష్ణా, మచిలీపట్నం.

మద్రాస్ స్మాల్ కాజెస్ కోర్టు

M. P. No. 247 & 248 of 1966
in
Suit No. 1795 of 1965

వాది: పిటిషనర్లు : శ్రీ బాలగోపాల్ మెటల్స్ ప్రతివాదులు: రెస్పాండెంట్లు: 1. వీరరాఘవన్, 2. శ్రీ కన్యకా బ్రదర్స్ & మెటల్ స్టోర్స్, గుంటూరు (చేర్చదలచిన వ్యక్తి)

రెండవ రెస్పాండెంటును రెండవ వాదిగా పై దావాలో చేర్చి, ప్లెయింటును సవరించుటకై పైన తెలిపిన M. P. Nos. 247 & 248/1966 లను వాది దాఖలుచేసి యున్నారనియు, సదరు దరఖాస్తులు ఆఖరు తీర్మానం నిమిత్తం తేది 22-4-66 వ జడ్జి యెదుట విచారింపబడునని యియు, ప్రతివాది హాజరుకాకున్న దరఖాస్తులు ఎక్సుపార్టీగా విచారింపబడునని యియు, 2వ ప్రతివాదికి నోటీసు యివ్వడమైనది.

ఎ.ఎ.ఎస్. ముస్తాఫా, వాది తరఫు వకీలు.

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ వారిచే ఈ క్రింద నుదహరించిన పనిచేయుటకు సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ఈ ఆఫీసునకు 30-4-66 వ తేదీ 2 గం॥ లోపల చేరునట్లు పంపవలెను. అదేరోజు సా॥ 4 గంటలకు టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును.

పని వివరము : రిక్షా ట్రాలీ-2 (రెండు.)
ఎస్టిమేటు మొత్తము రు 1300.

ఇతర వివరములు ఈ ఆఫీసు పనివేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

శెక్రటరీ,
లోకల్ లైబ్రరీ అథారిటీ, కృష్ణా, మచిలీపట్నం.

కమలాపురం గ్రామ పంచాయతి టెండరు ప్రకటన

కడపజిల్లా కమలాపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఈ క్రింద నుదహరించిన పనిచేయుటకు సీలువేసిన టెండర్లు కమలాపురం గ్రామ పంచాయతీ కార్యనిర్వాహకాధికారిచేగాని లేక వారి అనుమతిపొందిన వారిచేగాని తేది 30-4-1966 సాయంత్రము 3-00 గంటల వరకు ఆఫీసు పనిచేయుకాలములో టెండర్లు తీసుకొనబడును. అదేరోజు 3-30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున పంచాయతీ కార్యాలయములో టెండర్లు తెరువబడును. ఈ క్రింద నుదహరించినవానికి దానికెదురుగా చూపబడిన ధరవత్తు సొమ్మును పంచాయతీ కార్యాలయములో చెల్లించి రశీదును టెండరు ఫారమునకు జతపరచవలయును. ధరవత్తు సొమ్ము చెల్లించని టెండర్లు నిరాకరింపబడును. గడువులోపల పనిని పూర్తిచేయ వలయును. తక్కిన వివరములు ఆఫీసు పనిచేయువేళలలో తెలుసుకొనవచ్చును.

పనివివరము: గంగమ్మ దేవాలయమువీధిలో చౌకునుండి గుత్తిరామసుబ్బయ్య సత్రంవరకు సోపురోడ్డు సరియు అవ్వటినుండి గ్రామ చావిడివరకు సోపురోడ్డుకు మెటలురోడ్డు వేయుట మరియు తారురోడ్డు వేయుట.

ఎస్టిమేటు మొత్తం రు. 9900/-
ధరావత్తు సొమ్ము రు. 495/-

పనిని పూర్తిచేయుటకు గడువు ఆరు మాసములు.

తే. 14-4-66 కమలాపురం (గ్రామపంచాయతి. (సం) పి. గంగిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

టాంకర్ల అడ్డగింపు: బ్రిటన్ పైస్మిత్ అక్షేపణ

రొడీషియా, బ్రిటన్ దేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా తెగతెంపులు

శాలిస్‌బరీ, ఏప్రిల్ 17 : రొడీషియాకు నౌకలద్వారా చమురు సరఫరాకాకుండ చూడటానికి జరిగిన ప్రయత్నాలను తాను భగ్నం చేయలేకపోయినట్టు రొడీషియా అక్రమ ప్రభుత్వ ప్రధాని శ్రీ స్మిత్ నిన్న అంగీకరించారు. రొడీషియా బ్రిటన్‌తో చిట్టచివరి దౌత్యసంబంధాలను తెంచుకుంటున్నట్టు ఆయన ప్రకటించారు.

రేడియోలో మాట్లాడుతూ ఆయన బ్రిటన్‌ను ఘాటుగా విమర్శించారు. లండన్‌లోని రొడీషియా దౌత్యబృందం కార్యాలయం 'రొడీషియా హౌస్'ను మూసివేయటానికి శాలిస్బరీలోని బ్రిటిష్ దౌత్య కార్యాలయాన్ని మూసివేయాల్సిందిగా పుత్రర్వు చేయటానికి నిశ్చయించినట్టు ఆయన తెల్పారు.

రొడీషియా ఏకపక్షనిర్ణయంగా స్వాతంత్ర్యాన్ని ప్రకటించినప్పటినుంచి ఉభయ దేశాలలో నామకః కొద్దిమంది దౌత్యసిబ్బందిని మాత్రమే ఉంచారు.

బ్రిటన్ తీసుకున్న చర్య రొడీషియా వ్యవహారాల్లో పైనికంగా జోక్యం కల్గించకోవటమేనని, బ్రిటన్ తన వాగ్దానాలను తప్పినడిచిందని, నిజాన్ని మార్చి మాట్లాడిందని, ఈ కారణాలుగా దౌత్యకార్యాలయాన్ని మూసివేయటానికి నిర్ణయించుకున్నట్టు శ్రీ స్మిత్ తెల్పారు.

'జోవా-5' తైలవాహక నౌకలోని చమురు రొడీషియాకు వుద్దేశింపబడినదేనని అధికారరీత్యా అంగీకరించటం ఇదే మొదటి సారి.

పోర్చుగల్, ఈ నౌకతాలూకు గ్రీక్ యజమానుల వద్దనుండి ఎటువంటి గొడవలు రాకుండా చేసుకోవటానికి ఈ తైలాన్ని వుపయోగించుకోలేదని రొడీషియా నిల్పుయించుకున్నదని శ్రీ స్మిత్ తెలియజేశారు.

ఈ విషయమై మరీ ఎక్కువగా ఆందోళన పడనక్కరలేదని, గొట్టంమార్గానికి బదులు సంప్రదాయసిద్ధమైన పద్ధతుల ద్వారా చమురును తెచ్చుకోవచ్చునని ఆయన రొడీషియా ప్రజలకు అభయం యిచ్చారు.

గ్రీకు తైలవాహకనౌక 'మాన్యాలా' నిన్న డర్బన్ నుండి తెలియని గమ్యస్థానానికి బయల్దేరి వెళ్ళటానికి సన్నాహాలు చేసుకున్నది. క్రిందటి ఆదివారంనాడు బ్రిటిష్ నౌకాబృందం దీనిని బెయిరా నుండి మళ్ళించింది. నౌకలో 15,000 టన్నుల చమురు ఇంకా అలాగే వున్నది.

శాలిస్‌బరీలోని బ్రిటిష్ దౌత్యసిబ్బంది అధిపతి శ్రీ జాన్ పెన్నింగ్స్ నిన్న ఉదయం యథాప్రకారం తమ కార్యాలయానికి హాజరైనారు. దౌత్యకార్యాలయాన్ని మూసివేయాలని శ్రీ స్మిత్ ముందుగా సూచించలేదని, తనకు ఇంకా అధికార రీత్యా ఎటువంటి ఆదేశం రాలేదని ఆయన తెల్పారు.

బోధన్ దగ్గర లారీ దగ్ధం

హైదరాబాద్, ఏప్రిల్ 16: బోధన్‌కు ఏడు మైళ్లదూరంలో నిన్న కొందరు దుండగులు ఒకలారీని తగులబెట్టినట్లు నడ్కుడ పోలీసు కార్యాలయానికి అందిన వార్తను బట్టి తెలుస్తోంది.

ఈ నెల 12 వ తేదీన ఆ లారీ ఒక ప్రమాదంలో చిక్కుకోగా ఆ లారీని ఆ ప్రాంతంలోనే వదిలిపెట్టి వెళ్లారట.

బోధన్‌లో ఇటీవల సంఘర్షణలకు కారకులైనవారిపై, దుకాణాలు లూటీచేసి దానికి మతస్వరూపం ఇవ్వటానికి యత్నించినవారిపై నేరం కటినంగా చర్య తీసుకోవలసిందిగా నిజామాబాద్ జిల్లా అధికారులకు ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శ్రీ కె. యస్. అనంతరామన్ ఆదేశాలు పంపినట్లు తెలుస్తోంది. యం. యల్. సి. శ్రీ అబ్బాయూనస్ విజ్ఞప్తిని పురస్కరించుకొని ప్రధానకార్యదర్శి ఈ చర్య తీసుకున్నారు.

మైసూర్ శాసనపరిషత్ హల్లికెరి ఎన్నిక

ధార్వార్, ఏప్రిల్ 17: మైసూరు శాసనపరిషత్ అధ్యక్షుడు శ్రీ జి. వి. హల్లికెరి (కాంగ్రెసు) నేడు మైసూరు శాసనపరిషత్‌కు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

శ్రీ హల్లికెరి ధార్వార్ జిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గంనుండి శాసనపరిషత్‌కు పోటీ చేశారు. ఈ పోటీలో ఆయనకు ఏకైక ప్రత్యర్థిగా నిలిచిన శ్రీ సి. ఎస్. పాటిల్ (ఇండి) తమ అభ్యర్థిత్వాన్ని నిన్న ఉపసంహరించుకోవటంతో శ్రీ హల్లికెరి ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

బెయిరా రేవువద్ద సైనిక సంచలనం

బెయిరా (మొజాంబిక్), ఏప్రిల్ 16: ఇక్కడి రేవు పరిసరంలో రెండురోజులనుంచీ సైనిక సంచలనం కనిపిస్తోంది. ఇందుకుకారణమేమిటో అధికారరీత్యా ఏమీ తెలియలేదు.

విజయవాడలో దేవర్ కార్యక్రమం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 12: కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. దేబర్ ఆంధ్రలో రెండురోజులపాటు పర్యటనకు ఏప్రిల్ 23 న వస్తున్నారు.

ఆయన ప్రధాన కార్యక్రమం విజయవాడలో ఏప్రిల్ 24 న గాంధీపర్వతంపై మూడవ విభాగంలో మొక్కలనాటే కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేస్తారు. అదేరోజున ఈ కార్యక్రమానికి ముందు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలోనూ, గాంధీ స్మారక నిధి, ఖాదీ కార్యకర్తల సమావేశంలోనూ ప్రసంగిస్తారు. ఆ సాయంకాలం శ్రీ దేబర్‌కు, ఆయనతోపాటు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ తిమ్మారెడ్డి గారలకు విజయవాడ పురపాలక సంఘం పౌరసన్మానం చేస్తుంది.

స్టేడియం భవనాల ప్రారంభోత్సవ సభకు శ్రీ దేబర్ అధ్యక్షతవహిస్తారు. తరువాత పట్టణ కాంగ్రెస్ అధ్యర్యాన జరిగే బహిరంగ సభలో ఉపన్యసిస్తారు. 25 వ హైదరాబాదు మీదుగా బొంబాయి వెడతారు.

అనంతపురం రోటరీ క్లబ్

అనంతపురం, ఏప్రిల్ 13: అనంతపురం రోటరీ క్లబ్ యాజమాన్యమును నిన్న సాయంకాలం పల్లా సహకార లేండ బ్యాంక్ జూబిలీ హాలులో ఉస్మానియా యూనివర్సిటీ ఫిలాసఫీ రీడరు శ్రీ వి. మధుసూదనరెడ్డిగారు ఉపన్యసించుచు పూర్వమువలె కాలమంతయు వేద విజ్ఞానమునకే వినియోగించి బురుషులుగా నేడు కాలముగడపుట సాధ్యముగాదనియు పాశ్చాత్యదేశములలో వలె నేటి విద్య పద్ధతి భారత సాంప్రదాయముల కనుగుణముగా లేదనియు కాబట్టి పూర్వ సంస్కృతి ఆధారంగా నేటి కాలమునకు సమన్వయపరచి మానవ జాతిని తీర్చుట అవసరమని తెలిపిరి. హిందూ విజ్ఞానము ఉత్కృష్టమైనదని, దాని నుద్ధరించుటకు ఉస్మానియా విశ్వవిద్యాలయము ఒక శిక్షణాశాల నేర్పాటు చేయదలచి ప్రయత్నించుచున్నదని నుడివిరి. శ్రీ వేమారెడ్డిగారు అధ్యక్షత వహించిరి. అరవింద నగరులోని అరవిందా శమములోగూడ రెడ్డిగారు ఉపన్యసించిరి. (స్వ.వి.)

రాష్ట్రంలో కలరావ్యాధి

హైదరాబాద్, ఏప్రిల్ 14 : ఆంధ్రప్రదేశ్‌లో ఏప్రిల్ 6 వ తేదీతో అంతమైన వారంలో 37 మందికి కలరా తగిలి 17 మంది మరణించారు. ఈవ్యాధి ఖమ్మంజిల్లాలో ఉంది.

రాష్ట్రంలో మామూలు 10 మందికి తగిలి ముగ్గురు మరణించారు. అందులో హైదరాబాదులో 8 మందికి తగలగా ఇద్దరు మరణించారు.

టేబుల్ టెన్నిస్ :

స్వీడన్ పురుషులజట్టుకు ఐరోపా ఛాంపియన్ షిప్

స్త్రీల బిరుదు హంగరీ కైవసం

లండన్, ఏప్రిల్ 17: రాత్రి యిక్కడ జరిగిన టేబుల్ టెన్నిస్ పోటీలలో స్వీడన్ సోవియట్ యూనియన్‌ను వోడించి యురోపియన్ పురుషుల బిరుదాన్ని నిలుపుకున్నది.

స్త్రీల బిరుదును హంగేరీ గెల్చుకున్నది 1958—60 లలో గూడా హంగేరీ మహిళలే యీ బిరుదును సంపాదించి ఉన్నారు. రాత్రి ఈ పోటీ ఫైనల్‌లో గూడా రష్యన్ మహిళలు వోడిపోయారు.

కెన్యాపై భారత టేబుల్ టెన్నిస్‌జట్టుకు ఘనవిజయం

నైరోబీ, ఏప్రిల్ 17 : భారత టేబుల్ టెన్నిస్‌జట్టు క్రిందటిరాత్రి కెన్యాతో ఆడిన రెండవ టెస్టులో మొత్తం ఎనిమిది గేములను గెల్చుకున్నారు.

భారతీయులు సరాసరి సెట్లలో తొలి టెస్టు పోటీని గెల్చారు. ఉపేంద్రరాజుతో ఆడిన మీనాథకూర్, రైట్‌చార్జ్‌మన్‌తో ఆడిన గ్లేడిన్ డిమాజామాత్రం కొంత ప్రతిఘటన చూపారు.

కామన్వెల్తు ఆటలకు భారత్ జట్టు: క్రీడామండలి ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 : ఈ సంవత్సరం ఆగస్టులో జమైకా లోనికింగ్‌స్టన్‌వద్ద జరుగనున్న కామన్వెల్తు ఆటల పోటీలలో భారతదేశం పాల్గొనటానికి అఖిల భారత క్రీడామండలి సూత్రప్రాయంగాఆమోదించింది.

అయితే 51 మంది ఆటగాళ్ళతోగూడిన బృందాన్ని కింగ్‌స్టన్‌కు పంపాలన్న భారత ఒలింపిక్ సంఘం ప్రతిపాదనకు అంగీకరించింది, కేవలం క్రీడామండలి సూచించలేదు.

భారత హాకీజట్టు ఐరోపా పర్యటన

వచ్చేనెల ఆరంభంలో భారత హాకీజట్టును, ఐరోపా దేశాల పర్యటనకు పంపాలని భారత హాకీ సమాఖ్య చేసిన ప్రతిపాదనను గూడా మండలి ఆమోదించింది. ఈ భారతజట్టు మేలో హాంబర్గ్‌లో జరుగనున్న అంతర్జాతీయ టోర్నమెంటులో పాల్గొంటుంది.

సికిందరాబాద్ బెంగుళూర్ల ప్రదా: కేరళ ఫుట్‌బాల్ ఫైనల్

తిలుచేంద్రం, ఏప్రిల్ 17 : నిన్న సాయంత్రం యిక్కడ జరిగిన సేవా ట్రాఫీ సాకర్ టోర్నమెంటులో సికిందరాబాద్ ఇ. ఎం. ఇ. సెంటర్, బెంగుళూర్ ఎం. ఇ. జి. మధ్య జరిగిన ఫైనల్ పోటీ డ్రా అయింది, ఎవరూ గోలు చేయలేదు

ఇరాక్ కొత్త అధ్యక్షుడు

మాజీ అధ్యక్షుని సోదరుని ఎన్నిక

కీరుక్, ఏప్రిల్ 17: ఇరాక్ తాత్కాలిక సర్వసేనాధిపతి మేజర్‌జనరల్ అబ్దుల్ రహమాన్ ఆరిఫ్ ఇరాక్ అధ్యక్షుడుగా గతరాత్రి ఏకగ్రీవంగా ఎన్నికైనారని ఇరాక్ వార్తాసంస్థ ప్రకటించింది.

ఈ విషయాన్ని బాగ్దాద్ రేడియో ప్రకటించింది.

ఇరాక్ మాజీ అధ్యక్షుడు అబ్దుల్ సలాం ఆరిఫ్ గత బుధవారం నాటి రాత్రి విమాన ప్రమాదంలో మరణించారు. ఆయన సోదరుడు అబ్దుల్ రహమాన్ ఆరిఫ్ గతరాత్రి ఇరాక్ అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

మేజర్ జనరల్ ఆరిఫ్ కొత్త అధ్యక్షుడుగా ప్రమాణ స్వీకారం చేసినట్లు ఈ వార్తా సంస్థ వెల్లడించింది. అయితే మరే వివరాలనూ ప్రకటించలేదు.

మాజీ అధ్యక్షుని భౌతికకాయాన్ని బాగ్దాద్, నగర వీధులలో ఊరేగించి నగర మసీదులో భూస్థాపితం చేసిన కొద్ది గంటలలోనే కొత్త అధ్యక్షుడు నియామకాన్ని గురించిన ప్రకటన వెలువడింది.

మంత్రిమండలి, జాతీయ రక్షణమండలుల సంయుక్త సమావేశానంతరం కొత్త అధ్యక్షుని ఎన్నిక జరిగింది.

పూర్వాధ్యక్షుడు ప్రయాణం చేస్తున్న హెలికాప్టర్ దక్షిణ ఇరాక్‌లో ఒక ఇసుక తుపానులో తిక్కుపడటంవల్ల ప్రమాదం సంభవించి అధ్యక్షుడు, మరి ఇద్దరు మంత్రిమండలి సభ్యులు మరణించారు.

పూర్వాధ్యక్షుడు అబ్దుల్ సలాం మహమ్మద్ ఆరిఫ్ వృత్తి రీత్యా సైనికుడు రాజకీయంగా బలియైనవ్యక్తి.

ఆరిఫ్ మృతదేహాన్ని నిన్న బాగ్దాద్ నగర వీధులద్వారా మొదట ఒక శతఘ్ని శకటంలోనూ ఆ తరువాత ట్రాలీలేని కారులోనూ మెల్లగా ఊరేగించారు. ఆ తరువాత షేక్‌దారీ మసీదుకు తీసుకొని వెళ్లి ఆయన తండ్రి సమాధి ప్రక్కనే సమాధి చేశారు.

శతఘ్ని శకటం ఆరిఫ్‌మృతదేహాన్ని తీసుకొని వెళ్తుండగా దారి కిరువంకలా చేరిన వేలాది బాగ్దాద్ పౌరులు కనీళ్ళ పర్యంతమై శ్రద్ధాంజలి ఘటించారు. 1958లో ఆరిఫ్ విప్లవ దళాలను బాగ్దాద్‌లోని రాజభవనం పైకి నడిపించిన తరుణంలో ఆయన ఉపయోగించిన రెండు శకటాలు కూడ ఈ ఊరేగింపులో పాల్గొన్నాయి

ఢాక్కాలో పాక్ చైనా నాయకుల ఆకస్మిక సమావేశం

టాంజానియా విధానాలు

రెండవ ఉపాధ్యక్షుడు శ్రీ రషీదీకవావా వెల్లడి

డార్—ఎస్—సలాం, ఏప్రిల్ 17: స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండీ తమదేశం కూడ భారత్ వలెనే నిబంధ విధానానికి కట్టుబడి ఉన్నదనీ ఇబ్బందులు నెదుర్కొంటున్నదనీ టాంజానియా రెండవ ఉపాధ్యక్షుడు శ్రీ రషీదీకవావా అన్నారు.

'నెహ్రూ సిద్ధాంతం' అనే సదాచార ప్రదర్శనకు యిక్కడ ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ కవావా, పేదదేశమైన, వెనుకబడినదేశమైన భారత్ ఎన్ని ఇబ్బందుల నెదుర్కొంటున్నా శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ, నిబంధ విధానాలు కట్టుబడి ఉండటానికి ప్రయత్నించారనీ, మానవుని సమానత్వానికీ, మానవుని ఆత్మగౌరవపరిరక్షణకూ పాటుపడ్డారనీ ప్రస్తుతించారు.

1947 తరువాత ప్రచ్ఛన్న యుద్ధ సంఘర్షణల మధ్య భారత్ ఆ విధంగా నిబంధ విధానానికి ప్రారంభోత్సవం జరిపిందనీ, అదే సమయంలో ఇతర ప్రాంతాలలోని పలువత్తిడులకు ఉద్యమాలను భారత్ బలపరచిందనీ ఆయన అన్నారు.

మానవుల ఆత్మగౌరవానికీ సమానత్వానికీ సంబంధించి అదేవిధమైన సూత్రాలను అనుసరించటానికి టాంజానియా కూడ ప్రయత్నిస్తున్నదని శ్రీ కవావా అన్నారు. ఈ సూత్రాలకు అంతర్గతంగా కట్టుబడిఉండటం వల్ల టాంజానియాకు అనేక ఇబ్బందులు కలిగాయనీ, భవిష్యత్తులో యింకా అనేక ఇబ్బందులు కలుగవచ్చునీ, అయినప్పటికీ తాము ప్రతిపౌరుడూ గర్వించదగిన విధంగా టాంజానియాను తీర్చిదిద్దగలమనీ, అంతర్జాతీయ రంగంలో సగౌరవంగా తలెత్తుకు తిరుగగలమనీ దీని అర్థమని శ్రీ కవావా అన్నారు.

ఈ సిద్ధాంతాలకు కట్టుబడి నిలిచిన ప్రపంచ మేధావులకూ, నాయకులకూ ఋణపడి ఉన్నట్లు చెప్పుకోవటానికి టాంజానియా ఎంతో సంతోషిస్తున్నదనీ, ఈ మేధావులలో శ్రీ జవహర్‌లాల్ నెహ్రూకు సుస్థిరమైన స్థానం ఉన్నదనీ శ్రీ కవావా అన్నారు.

భారత్ మళ్ళీ దాడిచేస్తే ఆదుకుంటామని పాకిస్తాన్‌కు మార్షల్ చెన్‌యీ హామీ

ఢాక్కా (తూర్పు పాకిస్తాన్) ఏప్రిల్ 17 : పాకిస్తాన్‌లో చైనా అధినేత లియుషావోచి అధికార పర్యటన సమాప్తమవుతున్న సందర్భంగా చైనా పాక్ నాయకులు గత రాత్రి ఇక్కడ ఆకస్మికంగా సమావేశమైనారు.

ఈ సమావేశంలో పాక్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్, విదేశాంగమంత్రి శ్రీ జుల్ఫికర్ అలీ భుట్టో, చైనా అధినేత శ్రీ లియు విదేశాంగమంత్రి మార్షల్ చెన్‌యీలు పాల్గొన్నారు.

ఈ వ్యక్తిగత సంభాషణలలో చర్చకు వచ్చిన విషయాల వివరాలు తెలియరాలేదు. కాని వీరు అంతర్జాతీయ సమస్యలపై చర్చలు జరిపారని పాక్ అధికారులు వెల్లడించారు.

మొన్నరాత్రి తూర్పు పాకిస్తాన్ రాజధానిలో తమ గౌరవార్థం జరిగిన ఒక విందులో ప్రసంగిస్తూ మార్షల్ చెన్‌యీ అమెరికాకూ, వరోక్కంగా రష్యాకూ తీవ్రంగా ఖండించారు.

అమెరికాతో అత్యంత ముఖ్యమైన సంభాషణలు జరుపటానికి పాక్ ఆర్థిక మంత్రి నేడు వాషింగ్టన్ చేరుతున్నారు. ఈ సమయంలో ఢాక్కానుండి మార్షల్ చెన్‌యీ తీవ్ర విమర్శలు వాషింగ్టన్ చేసినా కక్ష పోవని పరిశీలకులు భావిస్తున్నారు.

చైనా నాయకులు ఒక పక్షం రోజుల క్రితం పశ్చిమ పాకిస్తాన్ పర్యటన ముగించిన సందర్భంగా లాంచనమైన పాక్ చైనా సంప్రతింపులు ముగిశాయి. చైనా నాయకులు నేడు బర్మాలో అధికార పర్యటన జరిపేవిమిత్తం రంగూన్‌కు బయలుదేరుతున్నారు.

చైనా నాయకులు తూర్పు పాకిస్తాన్‌లో రెండు రోజులపాటు పర్యటించారు.

దురాక్రమణకు వ్యతిరేకంగా సమైక్యంగా నిలువటమే చైనా పాకిస్తాన్ స్నేహపు ప్రాతిపదికా, లక్ష్యమూ అని చైనా అధినేత శ్రీ లియుషావోచి తమ గౌరవార్థం ఇక్కడ జరిగిన ఒక విందులో వివరించారు.

చైనా పాకిస్తాన్‌ల నిరంతరమైత్రి టోక్యో స్వీకరిస్తూ శ్రీ లియుషావోచి భారత్ పాకిస్తాన్‌పై దాడిచేస్తే, పాకిస్తాన్‌ను చైనా బలపరచగలదని మరోసారి వాగ్దానం చేశారు.

గత సెప్టెంబర్‌లో భారతదేశపు సాయుధ దురాక్రమణను పశ్చిమ పాకిస్తాన్ జయప్రదంగా తిరుగగొట్టిందని ఆయన అన్నారు.

'గతంలో మీ న్యాయమైన పోరాటాన్ని చైనీయులు దృఢ నిశ్చయంతో బలపరచారు. దురాక్రమణదారుడు మరోసారి మీపై దాడి చేయటానికి ప్రయత్నిస్తే చైనాయులు గతంలోవలెనే ఏవిధమైన తాత్సారమూ చేయకుండా దురాక్రమణను నిరోధించటంలో మిమ్మల్ని బలపరచగలరు' అని శ్రీ లియు అన్నారు.

దురాక్రమణకు వ్యతిరేకంగా సమైక్యంగా ఉండటం మీనూ చైనా పాకిస్తాన్‌లు ఒండొరులుండి మరి దేనినీ కోరటంలేదని ఆయన అన్నారు.

తమ మధ్యగల స్నేహ సంబంధాలను విచ్ఛిన్నం చేయటానికి ఏ శక్తి ప్రయత్నించినా చైనా పాకిస్తాన్‌లు అందుకు అనుమతించవని శ్రీ లియుషావోచి అన్నారు.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఈ నెల 13 వ తేదీన తమ నివాసంలో పెంచిన గోధుమ పైరును కోస్తున్న దృశ్యం.

ప్రభుత్వ ఖర్చుల్లో పొదుపునకు దీర్ఘ ఆలోచన అవసరం

హఠాత్తుగా నిర్ణయం అమలు సాధ్యంగాదని కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటన

మద్రాస్, ఏప్రిల్ 16 : ప్రభుత్వం తీసుకున్న వ్యయ కర్తనచర్యల ప్రభావం ఒకటి రెండు నెలల్లో కనబడదనీ, కొంత కాలంపాటు ఈచర్యలు కొనసాగవలసి వుంటుందని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ శచీంద్ర చౌదరి అన్నారు.

ఢిల్లీనుండి వచ్చిన ఆర్థిక, మంత్రి విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, యజమానిగా ప్రభుత్వానికి ఉద్యోగుల ఎడల బాధ్యతలు ఉన్నాయని కేంద్ర ఆర్థికమంత్రి చెప్పారు.

"అందువలన ప్రభుత్వం ఉద్యోగుల జీవితాలతో చెలగాట ఆడటానికి వీలు లేదు. ప్రభుత్వమునకు సంబంధించినంత వరకు కొంతమంది ఉద్యోగులు అధికంగా ఉండవచ్చును. అంతమాత్రంచేత వారిని వదలటానికి వీలులేదు. ప్రభుత్వమును సాంతం చేసి పొదుపు ఎంతవరకు సాధ్యమో తెలుసుకోవలసి ఉంటుంది" అని శ్రీ శచీంద్ర చౌదరి చెప్పారు.

శ్రీ చౌదరి కేంద్ర ప్రత్యక్ష పన్నుల సంఘ సంఘం సమావేశాల సందర్భముగ ఇక్కడికి వచ్చారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యము హెచ్చించే విషయంలో ప్రభుత్వం వారి పరిశీలనలో ఉన్న ప్రత్యామ్నాయ ప్రతిపాదనల గూర్చి అడుగగా అందుకు సంబంధించినవారినందరి సంప్రదింపులు కోరినట్లు, వివిధ వర్గాలనుండి అందిన సూచనలను పరిశీలిస్తున్నట్లు ఆర్థికమంత్రి తెలియజేశారు. ఆ సూచనల సాధ్యాసాధ్యములను పరిశీలించవలసి ఉండనీ, ప్రభుత్వం ఏమి చేయదలచిందీ స్పష్టంగా చెప్పజాలనని ఆయన అన్నారు.

"ఈ వ్యవహారంతో సంబంధంవున్న వారంతా సూచనలు చేయవచ్చును. అందువల్లనే ఆలస్యం. అవి ఎంతవరకు ఆచరణ యోగ్యమో, ప్రభుత్వం పరిశీలిస్తుంది. ఆచరణ సాధ్యమైనప్పుడే ప్రభుత్వం వానిని అమలు జరుపుతుంది" అని శ్రీ శచీంద్ర చౌదరి అన్నారు.

ప్రజల శ్రేయస్సుకు సంబంధించిన వ్యవహారాల్లో ప్రభుత్వం జాగ్రత్తగా వ్యవహరించవలసి ఉంటుందని హఠాత్తుగా నిర్ణయాలకు వచ్చి వ్యవహరించటకు వీలు లేదని ఆర్థికమంత్రి చెప్పారు. ఏ నిర్ణయం తీసుకున్నా దాని ప్రభావం ప్రజలపైన ఎల్లా ఉంటుందో పరిశీలించవలసి ఉందనీ పొదుపు చర్యలు అనేవి ఒక్క రాత్రిలో జరిగేవి కావని ఆయన అన్నారు.

దేశానికి కలిగే ప్రయోజనం దృష్ట్యా పరిక్రమలకు లైసెన్సులు ఇవ్వవలసిఉంటుందని మరో ప్రశ్నకు సమాధానంగా ఆర్థిక మంత్రి చెప్పారు.

45 నుంచి 50 కోట్ల రూపాయలవరకు ఎగవేసిన పన్ను ఆదాయం రాబట్టవందున పన్నుల భారమును తగ్గించుటకు వీలు లేదా అని అడుగగా ఆ మొత్తమును బడ్జెట్‌లో లెక్కకు తీసుకోవడం జరిందని కేంద్ర ఆర్థికమంత్రి అన్నారు.

జీవనమూల్యం పెరుగుదలను నిర్దుబాటు చేయడానికి ఇంకా కరువు భత్యము హెచ్చించటకు బదులుగా కేంద్ర ప్రభుత్వం నగదులోగాకుండా ఇతర మార్గాలలో సౌకర్యాలు కల్పించే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక సహాయమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడు ఇక్కడ చెప్పారు. కేంద్ర ఉద్యోగులకు ఇటీవల ఇచ్చిందే చివరిసారి నగదు సహాయం అని కూడా ఆయన అన్నారు. వర్తకులతంత్రం వల్ల కరువుభత్యం ఎంత పెంచినా కూడా ధరల పెరుగుదల నిర్దుబాటు కావడంలేదనీ, అందువలన ప్రయోజనం ఎవరికి చేకూరాలో వారికి లభించడంలేదని శ్రీ భగత్ అన్నారు. ఇకముందు సహాయం మన్ను రూపంలోనే ఉండగలదన్నారు. వానిని ఎల్లా ఎవరిద్వారా అందజేయాలనేది పరిశీలనలో వున్నట్లు రైల్వేలు, తంతి తపాలాశాఖలలో ఈ విషయాన్ని పరిశీలించడానికి రెండు సంఘాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం హెచ్చించినప్పుడల్లా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోర్కెలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం అధికంగా సహాయం ఇవ్వజాలదని శ్రీ భగత్ అన్నారు.

శ్రీ భగత్ కూడా కేంద్రప్రభుత్వ పన్నుల సలహా సంఘం సమావేశం సందర్భముగ ఇక్కడికి వచ్చారు.

చైనా భారత్ సంబంధాలు

మంతనాలకోసం కొందరి ఆలోచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 : భారతదేశం, చైనాలమధ్య సంబంధాలను గురించి ఏదో విధంగా తిరిగి మంతనాలను ప్రారంభించగల పద్ధతులను గురించి కాంగ్రెస్ ఎం. పీ.లలో కొందరు పెద్దలు గట్టి ఆలోచనలు చేస్తున్నట్లు తెలియవస్తున్నది.

మే నెలలో బొంబాయిలో అఖిల భారత కాంగ్రెస్ సంఘం సమావేశం జరుగుతుందిగనుక, అప్పుడు ఈ వ్యవహారాన్ని కదపాలనీ, ఇందుకు సంబంధించిన ప్రతిపాదనకు అందులో తీర్మానం కూడా వీరు ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈ ఆలోచనల ప్రకారం చైనాతో తగాదాను శాశ్వతంగా పరిష్కారం చేసుకొనేటందుకు మంతనాలు ఏట్లా జరగడమో తేల్చేందుకు అఖిల పక్ష మహాసభను ఏర్పాటుచెయ్యాలని యీ ఎం. పీ.లు సూచించగలరని తెలియవస్తున్నది.

పోతే చైనాతో మంతనాలు ఏవిధంగా కొనసాగడం మొదలైన విషయాలన్నీ ఈ అఖిల పక్ష సమావేశం అనంతరంగానే తేలవనీ, ఈ వ్యవహారాన్ని గురించి కొంతమంది సీనియర్ కాంగ్రెస్‌వాదులు అతివాద కమ్యూనిస్టులతో మంతనాలు కూడా జరిపారనీ, ఇప్పుడు ప్రధానమంత్రితో కూడా ఈ అతివాదులు మంతనాలు జరిపేందుకు వీలుగా యీ పెద్దలు ప్రయత్నాలు చేస్తున్నారని తెలియవస్తున్నది.

రాజ్యసభలో అతివాద కమ్యూనిస్టు సభ్యుడైన శ్రీ పి. రామమూర్తి, కొందరు కాంగ్రెస్ వాదులతో యీ వ్యవహారాన్నిగూర్చి చర్చించి ఉన్నట్లు కూడా తెలుస్తున్నది.

అయితే శ్రీ రామమూర్తి ప్రధానమంత్రిని తెలుసుకోలేదు.

చైనాతో ఏదోవిధంగా మంతనాలు ప్రారంభించేస్తే, చైనా—పాకిస్తాన్ కమ్మిస్టు సంఘటనకు ఎదుర్కోవలసిన ఇబ్బంది లేకుండా పోతుందనీ, ఇప్పుడు ప్రారంభమైన యీ ఆలోచనయొక్క అంతరార్థం అని కొందరు అంటున్నారు. ఈ ప్రయత్నం గనుక సఫలీకృతమైతే, లక్షణ వ్యయాన్ని తగ్గించడం, అభివృద్ధి పనులకు ఆ మొత్తాన్ని వినియోగించడం సాధ్యం కాగలదని కూడా యీ ఆలోచన అర్థం.

వైద్య పరిశోధనకోసం జపాన్ డాక్టర్ తిరాతకం

వందమందిపై విషక్రిములప్రయోగం: నలుగురిమృతి

టోక్యో, ఏప్రిల్ 16 : అంటురోగాలపై కొత్త సిద్ధాంతం కనిపెట్టడానికై తాను అనేకమందికి పైపాయిడ్, బంక విరోచనాలను కలిగించే క్రిములగల ఇంజెక్షన్‌లను చేశానని ఆ క్రిములు కలిసిన రొట్టెలను, పళ్లను అనుకులచేత తినిపించామని చైనా విశ్వవిద్యాలయం వైద్యాలయం డాక్టరు మిట్సోహరా సుజుకీ పోలీసులకు చెప్పాడు.

తాను యీవిధంగా పైపాయిడ్, బంక విరోచనాల క్రిముల పాలుచేసిన వ్యక్తుల సంఖ్య 100 కు పైగా ఉంటుందని కూడా అతడు ఒప్పాడు.

టోక్యోకు తూర్పు దిశగా చైబా నగరం ఉన్నది. అంటు వ్యాధులు సోకలేదని నమ్మకం గలవారికి తాను వ్యాధి క్రిములు ఎక్కించిన పళ్లను, రొట్టెలను పైపాయిడ్, వ్యాధి క్రిములుగల యింజెక్షన్‌లు యిచ్చానని పోలీసులకు యీ డాక్టరు చెప్పాడు. ఏప్రిల్ ఏడవ తేదీనుండి యీ నగరంలో పంత అంటు వ్యాధులు వ్యాపించిఉన్నాయి.

ఇతడు చేసిన యింజెక్షన్‌వలన ఒకసారి నలుగురు మరణించారు.

వైద్య సిద్ధాంతానికి అవసరమైన సమాచారం సేకరించటానికి మానవులపై కూడా అంటురోగాలను వ్యాపింపచేయటానికి ఒక వైద్యుడు ప్రయత్నించటం జపాన్ వైద్య చరిత్రలో యిదే ప్రథమం.

మానవ దేహంపై అంటురోగాలను గురించి పరిశోధించి కొత్త సిద్ధాంతం కనిపెట్టాలనే లక్ష్యంతో యీ పని చేశానని, తాను పట్టభద్రుడు కానందున అందరు చిన్న చూపు చూస్తున్నారు కాబట్టి కొత్త సిద్ధాంతం కనిపెట్టి తన పేరూ పెంచుకోవాలనే భావంతో తాను యీ దురాగతానికి పూనుకొన్నాని మరోక చెప్పినట్లు పోలీసులకు అన్నాడు.

ఏప్రిల్ 7 వ తేదీ చైబా విశ్వ విద్యాలయం అనుమతితో బంధించివుంచి, పోలీసులు పదే పదే ప్రశ్నలకు గురి చేయగా ఆఖరుకు గతరాత్రి అతడు వారి ముందు తన నేరం ఒప్పుకున్నాడు.

హైదరాబాదు, ఏప్రిల్ 15: కృష్ణా పశ్చిమగోదావరి జిల్లాల్లో ఊడం, వ్యభిచారం ఉధృతంగా వున్నట్లు కనిపిస్తోంది. 1965—66 లో 2214 దాడులు అంటే సగటున రోజుకు ఏడు దాడులు జరిగాయి. మొత్తం మీద సంవత్సరంలో 13,517 కేసులు నమోదు అయ్యాయి. ఒక్క ఏలూరులోనే సంవత్సరంలో 387 దాడులు జరిగాయి.

ఏజంట్లు కావలెను

నూలు శాల్వలు ఇరవై అంగులాలమ్ముటకు మంచి కమీషన్‌పై ఏజెంట్లు కావలెను. బహుమతులు అదనం శాంపిళ్లు ఉచితం. Hema Knitting Works, Chowk Gur Mandi Ludhiana.

పుస్తకములు

మిమ్మ తాళ్ళరాయ శెట్టి & సన్‌వారి వేమన పద్య రహస్యార్థ తాత్పర్య బోధిని (ప్రథమ, ద్వితీయ సంపుటములు) రు. 5/- పబ్లిషర్సు సుందరం, బుక్ సెల్లర్, 12—D, పిల్లయూర్‌కోయిల్ వీధి, లాంబరం W, మద్రాసు—45.

ప్రకటన

విశాఖపట్టణమునందు మా కార్యాలయము మరియు డిపో ప్రారంభించబడినప్పుడు యీ ప్రతికాముఖాన మేము ప్రకటించియుంటిమి. కాని, కొన్ని అనివార్య కారణములవలన యీ కార్యక్రమము ఆగిపోయినది. ఇందువలన మా ఖాతాదారులకు కలుగు యిబ్బందులకు చింతించుచున్నాము.

జెన్సన్ & నికోల్సన్ (ఇండియా) లి॥
7, అర్మీనియన్ వీధి, మద్రాసు-1.

హైద్రాబాద్ కార్పొరేషన్ అధికారుల అసమర్థత

నగరపాలక సంస్థ సమావేశంలో సభ్యుల నిశిత విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 15: హైదరాబాద్ నగర పాలక సంస్థ పరిపాలనలో అసమర్థత వానటికి హెచ్చు అవుతున్నదని కాంగ్రెసుకు చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రతిపక్షాలకు చెందిన కౌన్సిలర్లు నేడు ఆరోపించారు.

నగరపాలక సంస్థ పరిపాలన లోపభూయిష్టంగా ఉన్నదని సభ్యులు ఆరోపించారు. నగరపాలక సంస్థ అధికారులలో లంచగొండితనం ఎక్కువైందంటే కమిషనర్ పీఠంపై వర్య తీసుకొని లంచగొండితనాన్ని, పెద్దమొత్తాన ప్రవర్తనను అంతమొందించాలని ప్రతిపక్ష నాయకుడు శ్రీ దేవేంద్రపురి గోస్వామిలో సహా ప్రతిపక్ష సభ్యులు అన్నారు. వీధి చర్యల వంద సమస్యల విషయాలలోనూ, మౌలికసౌకర్యాలను ప్రజలకు విసరీలమైన ఇబ్బందులు కలుగుతున్నాయని వారు ఆరోపించారు.

నగరపాలక సంస్థలోని పన్నుల విభాగంపై వస్తున్న ఫిర్యాదులను పరిశీలించేందుకు నగరపాలక సంస్థ సమావేశం జరుగాలని 17 మంది కౌన్సిలర్లు కోరికపై సర్వసభ్య సమావేశం ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.

డిప్యూటీ మేయర్ శ్రీ సయ్యద్ అహ్మద్ అలీ యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

పన్నుల విభాగంపై వస్తున్న ఫిర్యాదులను పరిశీలించేందుకు తాత్కాలిక సంఘాన్ని ఒక దానిని నిలుపాలంటూ ప్రతిపక్షాల ప్రతిపాదన గూర్చి కాంగ్రెసు సభ్యులు స్పష్టతనివ్వాలని పట్టుపట్టడంతో అవకాశం ఇవ్వాలని మాట్లాడారు. అప్పటికీ నగరపాలక సంస్థ తమను తాను సరిదిద్దుకొనలేకపోతే దానిని చక్కబెట్టటానికి సభ్యులు మార్గాలను సూచించవచ్చునని అధికారపక్షానికి అ పేమ్మట ఒక సంఘాన్ని నియమించవచ్చునని వారు అన్నారు.

తాత్కాలిక సంఘాన్ని నియమించాలని ప్రతిపక్ష నాయకుడు శ్రీ గోస్వామి ప్రతిపాదించిన తీర్మానంపై జరిగిన చర్చకు కమిషనర్ శ్రీ అజిత్ సింగ్ సమాధానం చెబుతూ ప్రత్యేకమైన విచారణ సాధారణ ఆరోపణంపై విచారణ జరిపి అధికారులపై చర్య తీసుకోవటం సాధ్యపడదని అన్నారు. తమ దృష్టికి ప్రత్యేక లంచాలేదయినా తీసుకువస్తే నిందితులపై తగిన చర్య తీసుకొనటానికి వీలు కలుగుతుందని కమిషనర్ అన్నారు. పరిపాలనను మెరుగుపర్చటానికి పౌరులకు ప్రధాన ప్రతిబంధకం సిబ్బందిలో లంచగొండితనం కనిపిస్తుందనీ, ప్రజలు సహకరించటమే అవసరమనీ ఆయన అన్నారు.

కనీస్థాయిలో కూడ లేని అధికారులు నగర పాలక సంస్థలో 300 మంది వున్నారు. అర్హతలు గల వ్యక్తులు లభించని కారణంతో 100 మంది కొనటలేసు నియమించటం జరిగింది. అప్పటికి పోయిన సంవత్సరం ఎన్నడూ లేనంత ఎక్కువగా పన్నులు వసూలు అయ్యాయనీ, 1961 లో 45 లక్షల రూపాయలు వసూలయితే గత సంవత్సరం 83 లక్షల రూపాయలు వసూలయ్యాయనీ.

గత పది సంవత్సరాలుగా పన్నులు తిరిగి మదింపుచేసే కార్యక్రమం చేపట్ట లేదని కమిషనర్ అంగీకరించారు. కార్పొరేషన్ చట్టం ప్రకారం పన్నుల మదింపు నాలుగు సంవత్సరాల కొకసారి జరుగవలసి వున్నది. విజయవాడలాంటి పట్టణాలలో పన్నుల మదింపు నెలకొకసారి జరుగుతుంటుంది. ఈ పద్ధతే హైదరాబాద్ నగరంలో కూడ ప్రవేశపెట్టాలని కమిషనర్ సూచించారు.

కమిషనర్ జవాబు చెబుతూండగా నిద్యుత్ దీపాలు ఆరిపోవటంతో, సమావేశం వాయిదా పడింది.

అస్సాం మెయిల్‌కు ప్రమాదం: 29 మందికి గాయాలు

9 బోగీలు పట్టాలు తప్పిన వైనం

బల్‌పాయ్‌గురి, ఏప్రిల్ 17 : ఆగ్నేయ రైల్వేలోని కామాక్ష్యగుడి సముక్తంక్షేత్రం మధ్య అస్సాం మెయిల్‌కు నిన్న సంభవించిన ప్రమాదంలో 29 మంది గాయపడ్డారు.

ప్రమాదం జరిగిన ప్రాంతం ఇక్కడికి దాదాపు 70 మైళ్ళదూరంలో ఉంది.

గాయపడినవారిలో ఇద్దరిని ఆసుపత్రులకు రైల్వే వర్క్‌షాప్‌లో చేర్చారు. మిగిలినవారికి ప్రథమచికిత్స చేసి పంపివేశారు.

ఇక్కడికి అందిన సమాచారాన్నిబట్టి మెయిల్ బండిలోని 9 బోగీలు పట్టాలు తప్పాయని తెలుస్తున్నది.

బల్‌పాయ్‌గురి డిప్యూటీ కమిషనరూ, పోలీసు సూపరింటెండెంట్‌లు సమాచారం అందిన వెంటనే ప్రమాదస్థలానికి వెళ్లారు. బండిలోని ప్రయాణికులు వేరొకబండిలో ప్రయాణం చేయటానికి ఏర్పాటుచేశారు. ప్రమాదకారణాలను గురించి దర్యాప్తు జరుగుతున్నది. వివరాలు అందలేదు.

జకోస్లావేకియా విదేశాంగశాఖ ఉపమంత్రి డాక్టర్ లాడిస్లావ్ జెమిమోవిచ్ ఈ నెల 13 వ తేదీన ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజును కలుసుకొని, తమ దేశంలో [illegible] అధ్యోనించినప్పటి దృశ్యం. కేంద్ర వరుసా మంత్రి [illegible] ఈ చిత్రంలో కూడాకలరు.

సింహళంలో కుట్ర వ్యవహారం: ప్రభుత్వంవద్ద తగినంత రుజువు

తాత్కాలిక ప్రధాని జయవర్ధనే వెల్లడి

కొలంబో, ఏప్రిల్ 14: సింహళంలో ఒక ముఠా పాత్యద్వారా అయిదారేళ్ల ప్రభుత్వాన్ని కూల్చాలనే దృఢనిశ్చయంతో ఉన్నట్లు నిరూపించటానికి ప్రభుత్వంవద్ద తగినంత సాక్ష్యం ఉందని సింహళ ప్రభుత్వ తాత్కాలిక అధినేత శ్రీ జె. ఆర్. జయవర్ధనే నిన్న సింహళ ప్రతినిధుల సభలో వెల్లడించారు.

ఏరికో అనేకులు ముందుకు వచ్చి ప్రకటనలు చేస్తున్నారనీ, ఒక వ్యక్తి ఇదివరకే ఒక ప్రకటన చేశాడనీ, వచ్చే కొద్దిరోజులలో ఇంకా అనేకులు ప్రకటనలు చేయగలరనీ ఆయన అన్నారు.

వచ్చే కొద్దిరోజులలో ఇంకా అనేక విషయాలు బయటికి రాగలవనీ, వీరందరినీ విచారణకు నిలిపేవరకూ సభవారూ, దేశీయులూ వోర్మి వహించాలనీ శ్రీ జయవర్ధనే కోరారు.

వచ్చే కొద్ది వారాలలో కేసు దాఖలుచేయటానికి సిద్ధంకాగలదనీ, అయితే విచారణ కోర్టుమార్షల్‌ద్వారా జరుగాలా లేక మామూలు న్యాయ స్థానాల్లద్వారా జరుగాలా అనే విషయం యింకా నిర్ణయం కావలసి ఉందనీ ఆయన అన్నారు.

కుట్ర కేసులో సంబంధం ఉన్న డిటెన్యూలను కైదులో ఎలా చూస్తున్నారనే విషయంపై వచ్చిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ జయవర్ధనే ఇద్దరు వ్యక్తులు ఆత్మహత్య చేసుకోవటం చాల దురదృష్టకరమనీ, ఈ విషయాన్ని మేజిస్ట్రేటు దర్యాప్తు చేస్తున్నారనీ అన్నారు.

డిటెన్యూలను మానవులుగా చూడాలని తాము కోరుతున్నామనీ, ఈ నిర్బంధితుల నుంచిన కైదును వ్యాయుమంత్రిత్వశాఖ శాశ్వత కార్యదర్శి సందర్శించారనీ, అయితే డిటెన్యూ లెవరూ ఆయనకు ఏ విధమైన ఫిర్యాదులూ చేయలేదనీ శ్రీ జయవర్ధనే అన్నారు.

బౌద్ధ భిక్షువుపై డిటెన్షన్ ఉత్తర్వు

పొపపిట గెడెరా జ్ఞానసీహా అనే ప్రముఖ బౌద్ధభిక్షువుపై ప్రభుత్వం డిటెన్షన్ ఉత్తర్వు జారీ చేసింది. ఈ భిక్షువుకు ప్రభుత్వంపై జరిగిన కుట్రతో సంబంధం ఉందనే ఆరోపణపై ఈ ఉత్తర్వు జారీ అయింది.

సిరిమావో బండారనాయకే అధ్యక్షత గల శ్రీ లంక ఫ్రీడంపార్టీతో ఈబౌద్ధభిక్షువుకు సన్నిహిత సంబంధం ఉందని తెలుస్తున్నది. సింహళంలోని చెడులన్నిటికీ పరిష్కారమార్గం నియంతృత్వమేనని ఈ భిక్షు గతంలో ప్రచారం చేసి ఉన్నాడు.

ఈ భిక్షు ప్రస్తుతం కనిపించటం లేదని తెలుస్తున్నది.

పెకింగ్‌లోని జకార్తా రాయబారి రాజీనామా

పెకింగ్, ఏప్రిల్ 17 : చైనాలోని ఇండోనేషియా రాయబారి శ్రీ జాపేతో తన పదవికి రాజీనామాచ్చారు.

ఇండోనేషియా విదేశాంగ విధానంలో మార్పులకు సామ్రాజ్యవాదులు, అమెరికా గూఢచారిశాఖ, వారి ఏజెంట్లు కారకులని ఆయన నిందించారు.

విద్యుచ్ఛక్తి సలహా సంఘం

ఎనిమిదిమంది సభ్యులతో ఏర్పాటు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 16: పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి సరఫరాకు సంబంధించిన విషయాలపై సలహా ఇచ్చేందుకు, రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు ఒక సలహాసంఘాన్ని ఏర్పాటు చేసింది.

అరుగురు అధికారులకు, వాణిజ్య పారిశ్రామిక మండలుల సభ్యుల ప్రతినిధి ఒకరిని, అఖిలభారత ఉత్పత్తిదారుల సంస్థ, ఆంధ్రప్రదేశ్ బోర్డు ప్రతినిధి ఒకరిని ఈ సంఘంలో సభ్యులుగా నామినేట్ చేయడం జరిగింది.

అభివృద్ధి విద్యుచ్ఛక్తి సమాచారం పంపిణీ అయ్యేలా చూసేందుకు విద్యుచ్ఛక్తి కోతను సమర్థంగా అమలుచేయాలి, పరిశ్రమల పని కాలాలను అదనుగా తీసి సర్దుబాటు చేయాలని వాణిజ్యమండలుల సభ్యుల అభిప్రాయాలు కోరింది.

ఈ సూచనలను గురించి, ఇటీవలి పరిణామాలను గురించి చర్చలు జరిపేందుకు సాధ్యమైనంత త్వరలో సంఘం సమావేశం ఏర్పరచవలసినదిగా, సమాచార విద్యుచ్ఛక్తి బోర్డును కోరింది.

కొత్త నీలిరంగు

కోహినూర్

వజ్రంకన్న పదునైనది, మెత్తని శుభ్రత క్షౌరమునకు

ఏలాగయితేనేం, యింతకాలానికి ఒక మంచి నీలిరంగు బ్లేడు. వజ్రంకన్న పదునైన కోహినూర్ వచ్చినది. ఎంతటి కఠినమైన వెంట్రుకలను అణచుటకు సరిపడే అంచులు ఈ బ్లేడులోని ప్రత్యేకత. దీనిలో క్షౌరము అనందదాయకం. వజ్రంకన్నా పదునైన నీలిరంగు కోహినూర్ బ్లేడ్ నేటినుంచి వాడుటకు ప్రారంభించండి.



కోహినూర్

వజ్రంకంటే పదునుగల ప్రత్యేకమయిన అంచులుగల నీలిరంగు బ్లేడ్లు

ప్రస్తుతం దక్షిణ ఇండియాలోనే మాత్రం విక్రయించబడును

ఔషధములు

నారసింహ లేహ్యము

మేహము, విక్కాక, నిస్సత్తువలను పారించి శక్తివృద్ధిని, బలమును కలిగించును. 20 తు. డబ్బి రు. 4—00; రోజావుష్ప లేహ్యం—అతీర్ణమును, మలబద్ధమును పారించి చక్కగా కాలిపోవన మగును. 15 తు. రు. 1—50 వి.పి.పి. అండ్ కో, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

3 నెలలు ఉచిత బహుమతి

అందమైన స్త్రీలకు మిక్కిలి నూతనమైన ఆకర్షణీయమైనడిజైనులో రంగులతో సరిక్రొత్త కాశ్మీర్ ఆర్ట్ చీరెలు వచ్చివున్నవి. స్టాకు పరిమితం. పెద్ద సైజులలో మాత్రమే లభించును. 1కరు.10/- 2కి రు.18/- 3కరు.25/-4కరు.32/- రెండు లేక అంతకు పై చీరెలకు అర్డరు పంపిన వారికి సిల్క్ నెక్ టైలేక బ్లౌజుగుడ్డ ఉచితముగా పంపబడును. నీఆర్డరును నేడేపంపండి.

ARVIND AGENCIES (AT-55)
P. O. Box 1408, Delhi-6.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

పుస్తకముల రవాణాకైకొటేషన్లు

బుక్స్ బుక్ ప్రెస్, మింట్ కాంపౌండ్, హైదరాబాద్—22 నుండి పుస్తకములను రాష్ట్రములోని జిల్లా విద్యాశాఖాధికారి ప్రధాన కార్యాలయము లన్నింటికిని మరియు విజయవాడకున్ను 1-5-1966నుండి 31-3-'67 తేది వరకు రవాణా చేయుటకై సీలు వేసిన కొటేషన్లు సాధ్యమైనంత తక్కువ రేటులో ఈక్రింది సంతకము దారువిదే కోరబడుచున్నవి. ఇందుకు సంబంధించిన పూర్తి వివరములు కావలసిన వారు అభ్యర్థనపై పొందవచ్చును. పై కొటేషన్లు ఈ క్రింది సంతకము దారు లభించునకు 22-4-1966 తేది సా॥ 3.00 గంటలలోగా చేరునట్లు పంపవలెను.

ఎన్. నారాయణ్ రావు,
డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్
ప్రభుత్వ బుక్స్ బుక్ ప్రెస్, హైదరాబాద్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నోటిఫికేషన్

కింగ్ జార్జ్ హాస్పిటల్ — విశాఖపట్నం, ఉస్మానియా జనరల్ హాస్పిటల్, హైదరాబాద్ గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, కర్నూలు మూడేండ్ల డిప్లొమా కోర్సులలో 1-6-1966 తేదినుండి ఇంగ్లీషు బోధనా భాషగా నడుపబడు జనరల్ నర్సింగ్ శిక్షణ తరగతులలో ప్రవేశించుటకై నిర్ణీత ఫారములలో అవివాహితులు లేక విడాకులు అయిన స్త్రీ అభ్యర్థినులనుండి 7-5-1966 తేదీ వరకు, దరఖాస్తులు కోరబడుచున్నవి.

డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారికి సరవరి పంపు దరఖాస్తులు గమనింపబడవు.

విద్యార్హతలు : ఎస్. ఎస్. ఎల్. సి., హెచ్. ఎస్. సి., మెట్రికులేషన్ నందు ఉత్తీర్ణత లేక దానికి సమాన అర్హత.

గమనిక : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు కాబోయే అభ్యర్థినులకు ప్రాధాన్యతనూహబడును.

వయస్సు : శిక్షణ తరగతులలో ప్రవేశించు నాటికి 17 ఏండ్లకు తక్కువగాను 30 యేండ్లకు హెచ్చుగాను యుండకూడదు.

నిర్ణీత దరఖాస్తు ఫారములు మరియు ప్రస్పెక్టస్ కావలసినవారు స్వంత అడ్రసు స్టాంపు అతికించిన స్టాంపులు (25 పైసలు) అంటించిన 4"×10" పరిమాణముగల కవరు జతపరిచిన అభ్యర్థనపంపి పైన తెలిపిన శిక్షణ సంస్థల ప్రధాన అధికారులనుండి పొందవచ్చును. ప్రస్పెక్టస్ మరియు అప్లికేషన్ ఫారం భరీదుగ్రింద అభ్యర్థినులు 25 పైసలు ప్రభుత్వ బజారాలలో దేనియందైనా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేరున "XXIII—మెడికల్ జె. మివలేనియస్" అను శాఖకు చెల్లించి పొందిన చలానా రసీదులనుకూడ తమ అభ్యర్థనకు జతపరచవలెను.

గమనిక : ప్రస్పెక్టస్ మరియు దరఖాస్తు ఫారముల భరీదునకు మనియార్డరు మరియు పోస్టల్ స్టాంపులు అంగీకరింపబడవు.

ఏ. బి. ఎమ్. అబ్దుల్ ఖాదర్,
డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్.

సూపర్ | చక్ర | టిల్క్స్



తొందరలేని పయనానికి
TRW
సైకిల్ టయర్లు

తగిన TRW ట్యూబులతో వాడిన బరువును తగ్గించి, చాలా కాలము మన్నును.

ట్రివేంద్రం రబ్బర్ వర్క్స్ లిమిటెడ్
శంఖుముఖం, ట్రివేంద్రం-7
(కేరళ ప్రభుత్వ సంస్థ)

SISTA'S TRW 202 TB.

ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు:—
మెస్సర్స్ చెల్లాపిల్లి డిస్ట్రిబ్యూటర్సు, బ్రాంచి: 65/49-B, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్. (ఎ. పి.)

సింహావలోకనం

రొడీషియా సమస్య: బ్రిటన్ వైఖరి

ఈ కారణంగా వాషింగ్టన్‌నుండి లండన్‌కు ప్రయాణం చేయటం అంటే ఒకే దేశంలోని రెండు ప్రాంతాలమధ్య ప్రయాణం చేయటంలా ఉంటుందని ఎవరైనా భావించవచ్చును. కాని యథార్థ పరిస్థితి ఎంత మాత్రం యిలాలేదు. ఈమధ్య అమెరికా నుండి బ్రిటన్‌కు ప్రయాణం చేయటం ఒక దేశంలోని రెండు ప్రాంతాలమధ్య ప్రయాణం చేయటంలా కనిపించలేదు.

ఒక ప్రపంచం నుండి మరో ప్రపంచంలోకి వెళ్లటంలా ఉన్నది ఈ ప్రయాణం. అమెరికాలో ఎక్కడికి వెళ్లినాసరే వియత్నాం సమస్యే అందరి పెదవులపై అల్లాడుతున్నది. అదే వారికి సర్వస్వంగా ఉన్నట్టు తోస్తున్నది. ఇటు బ్రిటన్‌లో అందరి దృష్టి రొడీషియాపైన ఉన్నదీ. మిగతా విషయాలేవీ వారి దృష్టికి ఆనటంలేదు. కనీసం ప్రస్తుతానికి పరిస్థితి యిలా ఉన్నది. ఏడు గంటలకన్నా తక్కువ వ్యవధిలోనే— బ్రస్సెల్ జెట్ విమానం న్యూయార్కునుండి లండన్ చేరుకోవటానికి పట్టే వ్యవధి—ప్రపంచం యొక్క—భూమ్యాకర్షణ కేంద్రం సైగాన్ నుండి శాలిస్‌బరీకి జరిగిపోయినట్టు కనబడుతున్నది.

అమెరికన్లు వియత్నాం వ్యవహారంలో చూపిస్తున్న దోరణి బ్రిటిష్‌వారు రొడీషియా వ్యవహారంలో చూపిస్తున్న దోరణులమధ్య వ్యత్యాసం వున్నది. అది వారి స్వభావాలకు సంబంధించిన వ్యత్యాసం. వియత్నాం విషయంలో అమెరికాలో దాదాపు ప్రతిఒక్కరూ ఉద్రేకానికి గురిఅవుతున్నారు. వారి పుత్రులు వియత్నాంలో యుద్ధం చేస్తున్నారు. వారు ఉద్రేకానికి లోనవుతున్నారంటే అదొక్కటే కారణం. అమెరికా పరువు ప్రతిష్ఠలను కాపాడుకోవటానికి ఈ యుద్ధం చేస్తున్నట్టు వారు భావిస్తున్నారు. లండన్ పాఠశాలలు, భోజనశాలల్లో రొడీషియాను గురించి రచ్చయైనా పట్టించుకోనివారు పలువురు కనబడుతున్నారు. బ్రిటన్‌లో సాధారణమానవుడు రొడీషియాను గురించి తీవ్రంగా పట్టించుకుంటున్నాడంటే అందుకు తగిన కారణం వున్నది. ఇందులో ఏదైనా ఉన్నతాశయాన్ని నిలబెట్టుకోవాలన్న తాపత్రయం అతనికి లేదు. శాలిస్‌బరీలోని తెల్ల జాతీయులపై బ్రిటిష్ ప్రభుత్వం బలప్రయోగం జరుపకుండా చూడటమే అతనికి కావలసింది.

కాని బ్రిటిష్ ప్రభుత్వానికీ, బ్రిటన్‌లోని ప్రజా వ్యవహారాలతో సంబంధంవున్నవారికి ఈ సమస్య అంత సూక్ష్మమైనదికాదు. బలప్రయోగానికి, దమనకాండకు దూరంగా ఉండటంలో ప్రజలకు ఎంత ఆసక్తిఉన్నదో వీరికి కూడా అంత ఆసక్తి ఉన్నది. కాని ఒక వంక శ్రీ ఐయాన్‌స్మిత్ జాతి విచ్ఛిన్నతలో ఏర్పాటు చేసిన అక్రమ ప్రభుత్వాన్ని అంతం చేయటానికి కంకణం కట్టుకున్నట్టు బైటికి చాటుతూ ఉండటం వేరొకవంక బలప్రయోగానికి, దమనకాండకి దిగకుండా ఆ అక్రమ ప్రభుత్వాన్ని అంతం చేయటం ఈ రెండిటినీ ఎలా సాధించాలో బ్రిటన్ ప్రభుత్వానికి తెలిసినట్టులేదు. స్మిత్ అక్రమ ప్రభుత్వాన్ని అంతం చేయటానికి బ్రిటన్ సర్వసామాన్యంగా ప్రపంచానికి, ప్రత్యేకంగఆఫ్రికా దేశాలకు పవిత్రమైన వాగ్దానం యిచ్చింది. ఇప్పుడు బ్రిటన్ ఇరుకున పడింది. ఈ బాధ తీవ్రంగాను, వేధించకోలేనిదిగాను ఉన్నది.

ఈ కారణంగా బ్రిటన్‌లో సమాచార ప్రచార సాధనాలన్నీ రొడీషియాలో కాల్పులు ప్రారంభం కావచ్చుననే భయాన్ని ప్రకటిస్తూ ఒకటే వరుసన చర్చలు జరుపుతున్నాయంటే ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. శ్రీ హీత్ తన విదేశీ పర్యటన కాలాన్ని తగ్గించుకుని ఇంటికి వచ్చి పడ్డారన్న, శ్రీ విల్సన్ ఇంటికి రావాలని తొందరపడుతున్నారన్నా కూడా అక్కడపడవక్కరలేదు.

* * *

స్వదేశానికి మరల వచ్చిన వాటిమండి శ్రీ హీత్ రొడీషియా వ్యవహారమై నోరు మెదపకుండా ఊరుకున్నారు. ఆయన మౌనం తికమక పెడుతున్నది. రొడీషియా విషయంలో బ్రిటన్ ఎదుర్కొంటున్న చిక్కులకు ఈ మౌనం అదనపు కొలత. ఇంతవరకు లేబర్‌పార్టీ, టోరీపార్టీలు రొడీషియాపై ఆర్థిక ఆంక్షలను విధించే విధానంలో ఏవిధంగా నైతేనేమి కొంతవరకు భాగస్వామ్యాన్ని నిలబెట్టుకోగల్గాయి. కాని ఈ పార్టీల భాగస్వామ్యం ఇప్పుడు పూర్తిగా తెగ (తెంపులు కాకపోవచ్చుకాని పతనమయ్యే ప్రమాదంలోపడినట్టు కనబడుతున్నది. శ్రీ విల్సన్‌కు శ్రీ స్మిత్ పైన బలప్రయోగం చేయటం ఎలా యిష్టం లేదో టోరీలపై బల ప్రయోగం చేయటం కూడా ఆయనకు అదేవిధంగా యిష్టంలేదు. ఈ విషయాన్ని ఇదివరలో చెప్పినా మళ్లా ఇక్కడ పునరుద్ఘాటించక తప్పదు. కాని బ్యక్రాజ్యసమితి అనుమతి యివ్వటంతో బ్రిటిష్ ప్రధాని తీసుకోవలసివున్న చర్యలను అంగీకరించనివారు పార్లమెంటులో శ్రీ హీత్ వెనక బెంచీలలో కూర్చునేవారిలో అనేకులు ఉన్నారు. అంతేకాకుండా శ్రీ విల్సన్ పార్టీలోని పలువురు సభ్యులతో సహా అనేకమంది బ్రిటిష్ ప్రజలు ఆఫ్రికన్లు ఏ విషయమైతే జరగాలని ఆశిస్తున్నారో అది జరుగుతుందేమోనని భయపడుతున్నారు. ఇటీవల భద్రతామండలి ఆమోదించిన బ్రిటిష్ తీర్మానం రొడీషియాతో వ్యవహరించటానికి చాలదని, బ్రిటన్ మనస్సార్థిగా ఈ తీర్మానం చేయలేదని ఆఫ్రికన్లు ఆరోపించారు. రొడీషియాసమస్య పూర్తిగా బ్రిటిష్ వారికి సంబంధించిన సమస్య అని ఇదివరలో కామన్వెల్త్ ప్రధానులసభలో శ్రీ విల్సన్ వాక్రుచ్చారు. ఈ వ్యవహారాన్ని సమితి ముందుకు తీసుకు వెళ్లటంలో శ్రీ విల్సన్ ఈ వాదాన్ని వదులు కున్నారని బ్రిటిష్ ప్రజలు అంటున్నారు. అందువల్ల ఏదో ఒక దశలో సమితి ధర్మప్రవేశకలోని ఏదవ అధ్యాయాన్ని అనుసరించి రొడీషియా సమస్యను పరిశీలించేటు సమితిని వప్పించటం జరగవచ్చునని పీర్లు భావిస్తున్నారు. ఈ అధ్యాయం ప్రకారం చరిత్ర, రాజకీయాలు, భాష, యుద్ధతంత్రాలు-ఇవి అన్నీ చేరి బ్రిటన్, అమెరికాలకు ప్రయోజనాలు, దృక్పథాల విషయంలో సన్నిహితమైన పోలికను తెచ్చిపెట్టాయి. బ్రిటన్, అమెరికాలమధ్య వున్న ఈ ప్రత్యేక సంబంధం బ్రిటన్‌కు చాలాకాలంగా సంతోషకారణంగా వుంటున్నది. ఇతర దేశాలు బ్రిటన్, అమెరికాల అనుబంధాన్ని చూసి ఓర్వలేక పోతున్నాయి.

శాంతిని ప్రమాదం ఏర్పడినప్పుడల్లా అన్ని దేశాలు తప్పనిసరిగా పిటిషన్లు అంకెలను విధించటానికి పోటీపడుతుంటాయి.

ఈ సూత్రంలో చర్యను ఉపకోవాలనుకున్నవారు ఎంతటి నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారో అర్థంచేసుకోవటం అవసరమే అయినా అటువంటి పరిణామం ఏర్పడితే బ్రిటన్‌లో ఎటువంటి ప్రభుత్వానికైనా బహ్యాందమైన చిక్కులు తలెత్తవచ్చునని శ్రీ స్మిత్ అక్రమ ప్రభుత్వాన్ని అతలాకుతలం చేయగలనని శ్రీ విల్సన్ పెట్టుకున్న ఆశలు ఫలించలేదు. శ్రీ స్మిత్ ఏక పక్ష నిర్ణయంగా ప్రకటించిన స్వాతంత్ర్యాన్ని బైటికి కనిపించనా లోపల పైనా గట్టుకు వచ్చినప్పుడు కాకుండా అనిపించవచ్చునని లండన్‌లోని ఆఫ్రికన్, ఆసియన్ రాయబార ప్రతినిధులు పలువురు భావిస్తున్నారు. వారు తమ అభిప్రాయాన్ని దాచి పెట్టుకోలేదు కూడా.

రొడీషియా వ్యవహారంలో పైన చెప్పిన సమస్యలన్నవి ముఖ్యమైనవి. మరొకటి ఉన్నది. అది చమురు సరఫరాపై ఆంక్షల విధింపు వ్యవహారం. ఈ వ్యవహారంపై జరిగిన రగడ శ్రీ స్మిత్‌తో వ్యవహరించటంకన్నా కష్టంగవున్న ఒక సమస్యను ముందుకు తెచ్చింది. ఈ వాటికంలోని దుష్పరిణామాలు రొడీషియాకన్న దక్షిణాఫ్రికా, పోర్చుగీస్ దేశాలేవి ఇంతవరకు పడినవి చమురు సరఫరా ఆంక్షల ఉదంతం నిరూపించింది. ఇప్పుడు ఇందులోవున్న గడ్డు ప్రశ్న బ్రిటన్ తన బలాన్ని మిత్రులతో దక్షిణాఫ్రికాతో కటినంగా వ్యవహరించటానికి యిష్టపడుతుందా లేక వ్యవహరించి గట్టుతుందా లేదా అనేది.

(బ్రిటిష్ ప్రభుత్వం డాక్టర్ సాలజార్‌తో ఏమి అంటుంది లేక ఏం చేస్తుంది అనే ప్రశ్న అంత ముఖ్యమైనదికాదు. శాలిస్‌బరీకి జీవితనదర వస్తువులను సరఫరా చేయటంలో ప్రధాన సాధనంగా ఉన్నవారు డాక్టర్ వెర్వర్డ్. ఆయన రోడీషియాకు సప్లయీలను కొనసాగించటానికి కుతకుతలాడి యుద్ధ ఉన్నట్టు కూడా తోస్తున్నది. సమితి సర్వసభ్య సమావేశం వెడవెడ తీర్మానాలు చేసినప్పటికీ వర్ణ వివక్షత సమస్యపై దక్షిణాఫ్రికాపై విధింపబడిన ఆరిక ఆంక్షలను అమలు చేయటానికి బ్రిటన్ మొండిగా నిరాకరించందనే విషయాన్ని మరం మర్చిపోకూడదు.

వర్ణ వివక్షత వ్యవహారంపై బ్రిటన్ ఇదివరకు చేయకుండా వూరుకున్న పని ఇప్పుడు రొడీషియా వ్యవహారంలో జరిగేలా కాకం కనబడదు. ఉన్నదున్నట్టు చెప్పాలంటే దక్షిణాఫ్రికాపై ఆరిక ఆంక్షలను అమలు చేయటానికి వప్పుకుంటే బ్రిటన్ వీటా దక్షిణాఫ్రికా చెప్పున్న 40 కోట్ల పౌండ్ల విదేశీ వాణిజ్యానికి తలగడకాలు పడులుకోవలసి వుంటుంది. ఇటువంటి పనికి బ్రిటిష్ ప్రభుత్వం ఎన్నడూ వుసుకోదు. బ్రిటిష్ ఆర్థిక వ్యవస్థ ఒత్తిడిలోవున్న ప్రస్తుత సమయంలో అసలే ఇటువంటి సాహసానికి ఒడిగట్టదు.

శ్రీ ఇంద్రమల్ హోతా

యుంగా ప్రకటించిన స్వాతంత్ర్యాన్ని నిస్సిగ్గుగా చేజిక్కించుకోవటానికి సిద్ధంగా ఉన్నట్టు తోస్తున్నది. రొడీషియాపై గట్టి చర్యను తీసుకున్నట్టు బ్రిటన్ మరి బలవంతాన ముందుకు తోస్తే అప్పు పైటి పరి రొడీషియాపై ఏక పక్ష నిర్ణయంగా ప్రకటించిన స్వాతంత్ర్యాన్ని బైటికి కనిపించనా లోపల పైనా గట్టుకు వచ్చినప్పుడు కాకుండా అనిపించవచ్చునని లండన్‌లోని ఆఫ్రికన్, ఆసియన్ రాయబార ప్రతినిధులు పలువురు భావిస్తున్నారు. వారు తమ అభిప్రాయాన్ని దాచి పెట్టుకోలేదు కూడా.

రొడీషియా వ్యవహారంలో పైన చెప్పిన సమస్యలన్నవి ముఖ్యమైనవి. మరొకటి ఉన్నది. అది చమురు సరఫరాపై ఆంక్షల విధింపు వ్యవహారం. ఈ వ్యవహారంపై జరిగిన రగడ శ్రీ స్మిత్‌తో వ్యవహరించటంకన్నా కష్టంగవున్న ఒక సమస్యను ముందుకు తెచ్చింది. ఈ వాటికంలోని దుష్పరిణామాలు రొడీషియాకన్న దక్షిణాఫ్రికా, పోర్చుగీస్ దేశాలేవి ఇంతవరకు పడినవి చమురు సరఫరా ఆంక్షల ఉదంతం నిరూపించింది. ఇప్పుడు ఇందులోవున్న గడ్డు ప్రశ్న బ్రిటన్ తన బలాన్ని మిత్రులతో దక్షిణాఫ్రికాతో కటినంగా వ్యవహరించటానికి యిష్టపడుతుందా లేక వ్యవహరించి గట్టుతుందా లేదా అనేది.

(బ్రిటిష్ ప్రభుత్వం డాక్టర్ సాలజార్‌తో ఏమి అంటుంది లేక ఏం చేస్తుంది అనే ప్రశ్న అంత ముఖ్యమైనదికాదు. శాలిస్‌బరీకి జీవితనదర వస్తువులను సరఫరా చేయటంలో ప్రధాన సాధనంగా ఉన్నవారు డాక్టర్ వెర్వర్డ్. ఆయన రోడీషియాకు సప్లయీలను కొనసాగించటానికి కుతకుతలాడి యుద్ధ ఉన్నట్టు కూడా తోస్తున్నది. సమితి సర్వసభ్య సమావేశం వెడవెడ తీర్మానాలు చేసినప్పటికీ వర్ణ వివక్షత సమస్యపై దక్షిణాఫ్రికాపై విధింపబడిన ఆరిక ఆంక్షలను అమలు చేయటానికి బ్రిటన్ మొండిగా నిరాకరించందనే విషయాన్ని మరం మర్చిపోకూడదు.

వర్ణ వివక్షత వ్యవహారంపై బ్రిటన్ ఇదివరకు చేయకుండా వూరుకున్న పని ఇప్పుడు రొడీషియా వ్యవహారంలో జరిగేలా కాకం కనబడదు. ఉన్నదున్నట్టు చెప్పాలంటే దక్షిణాఫ్రికాపై ఆరిక ఆంక్షలను అమలు చేయటానికి వప్పుకుంటే బ్రిటన్ వీటా దక్షిణాఫ్రికా చెప్పున్న 40 కోట్ల పౌండ్ల విదేశీ వాణిజ్యానికి తలగడకాలు పడులుకోవలసి వుంటుంది. ఇటువంటి పనికి బ్రిటిష్ ప్రభుత్వం ఎన్నడూ వుసుకోదు. బ్రిటిష్ ఆర్థిక వ్యవస్థ ఒత్తిడిలోవున్న ప్రస్తుత సమయంలో అసలే ఇటువంటి సాహసానికి ఒడిగట్టదు.

బ్రిటన్: సమస్య యిదే

ఇది బ్రిటిష్ ప్రజా జీవనానికి సంబంధించిన పలో ముఖ్యమైన విషయాన్ని ముందుకు తెస్తుంది. ఈ అంశం ఇటూ, బయటా కూడా రాజకీయరంగంలో తీవ్రమైన పరిణామాలను తెచ్చిపెట్టవచ్చును. కొంతకాలంగా బ్రిటిష్ ఆర్థిక వ్యవస్థ అల్లకల్లోలంగా వుంటున్నది—టోరీలు పదవిమీదు సంవత్సరాలు ఏలుబడి సాగించి ఆర్థికవ్యవస్థను ఈ స్థితికి తెచ్చారని, వారినుండి అది తనకు సంక్రమించిందని శ్రీ విల్సన్ ఆరోపిస్తున్నారంటే అది కొంతవరకు సమర్థనీయమే. ఈ పితి కొనసాగుతూపోతే దేశ ప్రజల సంక్షేమం, ప్రపంచంలో బ్రిటన్ స్థానం దెబ్బతింటాయి. ఇందుకు నివారణ చర్యను తీసుకోవటానికి ఒక బబ్బంది ఎదురవుతున్నది. బ్రిటన్‌లోని పారిశ్రామిక స్వరూపం బహు పురాతనమైనదిగా, పనికిమాలినదిగా ఉన్నది. పరిశ్రమల యజమానులు, కార్మికులు కూడా దుబారా చేస్తున్నారు. ఉత్పత్తి పరిమితంగా ఉంటున్నది. పారిశ్రామికీకరణంలో గట్టి మార్పును ప్రవేశపెట్టటం అవసరం. కాని ఇందుకు పలుకుబడివున్న శక్తులభిప్రాయాలు కొందరు ప్రతిబంధకంగా వున్నారు. ఈ కారణంగా బ్రిటన్ ఆర్థిక వ్యవస్థకు నల్పరూప సరవైన తీవ్రమైన పోటీని కల్పించాలంటే బ్రిటన్ ఐరోపా సమిష్టి విపణిలో చేరడం ఒక్కటే మార్గమని వారాలకిగా గుర్తిస్తున్నారు. ఇప్పుడు బ్రిటన్‌ను ఐరోపా సమిష్టి విపణిలో చేర్చించ గానికి తిరిగి ప్రయత్నం కొనసాగే అవకాశం ఇచ్చితంగా కనబడుతున్నది.

అట్లాంటిక్‌కూటమి 'హాట్' భవిష్యత్తుపై ఫ్రెంచు అమెరికాలమధ్య తలెత్తిన విభేదం బ్రిటన్ పాటిట వరప్రసాదమైంది. బ్రిటన్ ఈపారి మళ్లా సమిష్టి విపణిలో చేరటానికి తిరిగి బ్రిటన్ ప్రయత్నాలను కొనసాగిస్తే భారత్ ఎటువంటి పరిణామాలకు లోనవుతుందనే విషయాన్ని పరిశీలించటానికి, చర్చించటానికి కావలసినంత వ్యవధి ఉన్నది. వస్తుతానికి భారత్—బ్రిటన్ సంబంధాలలో ఒకే ఒక అంశాన్ని పేర్కొనవచ్చును. శ్రీమతి ఇందిరాగాంధి ఇటీవల లండన్ విమానాశ్రయంలో బ్రిటిష్ ప్రధానిని కలుసుకున్నారు. అతర్వాత లండన్‌లో వారం రోజులు గడిపినవారికి ఉభయదేశాల సంబంధాలు సుస్థిరతానికి ఎచ్చే అవకాశం ఉన్నదని, ఉభయప్రధానుల సమావేశం అందుకు వాంటివాకం అని గ్రహ్యమైంది. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో చారిత్రక ప్రాబల్యం, పరిస్థితుల ప్రాబల్యం భారత్, బ్రిటన్‌లమధ్య ఒక 'ప్రత్యేక సంబంధాన్ని' నెలకొల్పాయి. ఆ సమయంలో కూడా కాశ్మీరు సమస్యపట్ల బ్రిటన్ చూపిన దోరణి భారత్‌కు అనుకూలంగా లేదు. అయినప్పటికీ, భారత్‌కామన్వెల్త్‌లోఉండరాదని భారతదేశంలో పలువురు ఉద్రేకాన్ని ప్రదర్శించినప్పటికీ, శ్రీ నెహ్రూ భారత రిపబ్లిక్‌ను కామన్వెల్త్‌లో ఉంచటానికి పట్టుబట్టారు. రెండు బలమైన కూటములమధ్య మధ్యంగా శ్రీ డల్లెస్ విబంధ విధానం అవినీతికరమైనదనే దోరణిని చేపట్టినందువల్ల తీవ్రంగా ప్రచ్ఛన్నయుద్ధం తలెత్తగలూ వచ్చిన తరుణంలో శ్రీ నెహ్రూ విధానానికి ఎంతైనా అర్థం ఉన్నది. (శ్రీ డల్లెస్‌తో వ్యవహరించటంలో భారత్‌కు, బ్రిటన్‌కు ఉభయ దేశాల మధ్య వున్న ప్రత్యేక సంబంధం కొంతవరకు తోడ్పడింది. అయితే ఉభయ దేశాలు ఒక పొరపాటు చేశాయి. ప్రత్యేక సంబంధానికి ప్రయోజనం, అర్థం లేకుండా పోయినప్పుడు కూడా భారత్, బ్రిటన్‌లు ప్రత్యేక సంబంధాన్ని అంటిపెట్టుకున్నాయి. దాని పర్యవసానంగా ఉభయదేశాలవారు హృదయవిదారకమైన బాధకు, నిరాశా నిస్పృహలకు గురైనవారు. కాశ్మీర్ సమస్యపై బ్రిటన్ దోరణి బాగా మారినప్పటికీ అది ఇంకా పోనికరంగానే ఉన్నదని భారతీయులు చెలుసుకున్నారు. గతించిన సంవత్సరాలలో మారిగా ఇప్పుడింక భారతీయులను స్వాతంత్రపరచటం కాని, వారి అభిప్రాయాన్ని తమ యిష్టానుసారం మలచటంకాని సాధ్యంకాదని బ్రిటిష్ వారు కనుగొని నిశ్చేష్టులైనారు. 1965 సెప్టెంబరు 6 వ తేదీన శ్రీ విల్సన్ చేసిన ప్రకటన అసలే బ్రిటనంటే మండిపడుతున్న భారతీయులపై అగ్గిమీద గుగ్గిలంలా పని చేసింది. భారత్ వెంటనే కామన్వెల్త్‌నుండి నిష్క్రమించాలని భారతీయులు ఆగ్రహావేశాలతో ప్రభుత్వానికి అభ్యర్థనలు చేశారు. మవుంట్‌బాటెన్ ప్రభువు న్యూఢిల్లీ అధికారులను మంత్రముగ్ధులను చేస్తారని ఎంత పేరుమోసినప్పటికీ ఆ సమయంలో ఆయన ఏమీ చేయలేకపోయారు. ఈ విషయాలు తన విధానాన్ని మార్చుకుంటుందని ఆశించటం తెలివితక్కువ. కాని ఇంతకుముందువలా శ్రీ విల్సన్ పాకిస్తాన్‌పట్ల గాడమైన వక్ర వైఖరి ప్రదర్శిస్తూ, పెద్దపెట్టున ప్రకటనలు చేయకపోవచ్చునని ఆశించవచ్చు.

పైన ఉదహరించిన పరిణామాలకుతోడు ఈ ఆశకు మరొక బరవత్తరమైన కారణం వున్నది. అది ఇటీవలి మాసాల్లో భారత్—పాకిస్తాన్ వ్యవహారాలకు సంబంధించి శ్రీహీత్ నిర్వహించిన భూమిక. ఆగ్నేయాసియా వర్యటనను పూర్తిచేసుకుని వచ్చినవాటినుండి ఈ కన్సర్వేటివ్ వాయకుడు భారత్, పాకిస్తాన్‌ల విషయంలో బ్రిటిష్ ప్రధాని వ్యవహరించితీరుకు ఆయనను బహిరంగంగాను, అంతరంగికంగాను దుయ్యబడుతూ వచ్చారు. ఈ విమర్శ శ్రీ విల్సన్‌లో ఆశించిన మార్పును తెచ్చింది. కన్సర్వేటివ్‌పార్టీకన్నా లేబర్ పార్టీ భారత్‌కు బాగా అనుకూలంగా ఉంటుందనే భ్రమ చిరకాలంగా భారత్‌లో కొందరికి ఉన్నది. ఇప్పుడు శ్రీ హీత్ విమర్శలు వారి కీ భ్రమను తొలగించివేయవచ్చును.

('స్టేట్స్‌మన్' సౌజన్యంతో)

భారత్‌కు ప్రాతికూల్యం: విల్సన్‌పై హీత్ విమర్శ

ఐరోపా సమిష్టి విపణిలో చేరటానికి తిరిగి బ్రిటన్ ప్రయత్నాలను కొనసాగిస్తే భారత్ ఎటువంటి పరిణామాలకు లోనవుతుందనే విషయాన్ని పరిశీలించటానికి, చర్చించటానికి కావలసినంత వ్యవధి ఉన్నది. వస్తుతానికి భారత్—బ్రిటన్ సంబంధాలలో ఒకే ఒక అంశాన్ని పేర్కొనవచ్చును. శ్రీమతి ఇందిరాగాంధి ఇటీవల లండన్ విమానాశ్రయంలో బ్రిటిష్ ప్రధానిని కలుసుకున్నారు. అతర్వాత లండన్‌లో వారం రోజులు గడిపినవారికి ఉభయదేశాల సంబంధాలు సుస్థిరతానికి ఎచ్చే అవకాశం ఉన్నదని, ఉభయప్రధానుల సమావేశం అందుకు వాంటివాకం అని గ్రహ్యమైంది. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో చారిత్రక ప్రాబల్యం, పరిస్థితుల ప్రాబల్యం భారత్, బ్రిటన్‌లమధ్య ఒక 'ప్రత్యేక సంబంధాన్ని' నెలకొల్పాయి. ఆ సమయంలో కూడా కాశ్మీరు సమస్యపట్ల బ్రిటన్ చూపిన దోరణి భారత్‌కు అనుకూలంగా లేదు. అయినప్పటికీ, భారత్‌కామన్వెల్త్‌లోఉండరాదని భారతదేశంలో పలువురు ఉద్రేకాన్ని ప్రదర్శించినప్పటికీ, శ్రీ నెహ్రూ భారత రిపబ్లిక్‌ను కామన్వెల్త్‌లో ఉంచటానికి పట్టుబట్టారు. రెండు బలమైన కూటములమధ్య మధ్యంగా శ్రీ డల్లెస్ విబంధ విధానం అవినీతికరమైనదనే దోరణిని చేపట్టినందువల్ల తీవ్రంగా ప్రచ్ఛన్నయుద్ధం తలెత్తగలూ వచ్చిన తరుణంలో శ్రీ నెహ్రూ విధానానికి ఎంతైనా అర్థం ఉన్నది. (శ్రీ డల్లెస్‌తో వ్యవహరించటంలో భారత్‌కు, బ్రిటన్‌కు ఉభయ దేశాల మధ్య వున్న ప్రత్యేక సంబంధం కొంతవరకు తోడ్పడింది. అయితే ఉభయ దేశాలు ఒక పొరపాటు చేశాయి. ప్రత్యేక సంబంధానికి ప్రయోజనం, అర్థం లేకుండా పోయినప్పుడు కూడా భారత్, బ్రిటన్‌లు ప్రత్యేక సంబంధాన్ని అంటిపెట్టుకున్నాయి. దాని పర్యవసానంగా ఉభయదేశాలవారు హృదయవిదారకమైన బాధకు, నిరాశా నిస్పృహలకు గురైనవారు. కాశ్మీర్ సమస్యపై బ్రిటన్ దోరణి బాగా మారినప్పటికీ అది ఇంకా పోనికరంగానే ఉన్నదని భారతీయులు చెలుసుకున్నారు. గతించిన సంవత్సరాలలో మారిగా ఇప్పుడింక భారతీయులను స్వాతంత్రపరచటం కాని, వారి అభిప్రాయాన్ని తమ యిష్టానుసారం మలచటంకాని సాధ్యంకాదని బ్రిటిష్ వారు కనుగొని నిశ్చేష్టులైనారు. 1965 సెప్టెంబరు 6 వ తేదీన శ్రీ విల్సన్ చేసిన ప్రకటన అసలే బ్రిటనంటే మండిపడుతున్న భారతీయులపై అగ్గిమీద గుగ్గిలంలా పని చేసింది. భారత్ వెంటనే కామన్వెల్త్‌నుండి నిష్క్రమించాలని భారతీయులు ఆగ్రహావేశాలతో ప్రభుత్వానికి అభ్యర్థనలు చేశారు. మవుంట్‌బాటెన్ ప్రభువు న్యూఢిల్లీ అధికారులను మంత్రముగ్ధులను చేస్తారని ఎంత పేరుమోసినప్పటికీ ఆ సమయంలో ఆయన ఏమీ చేయలేకపోయారు. ఈ విషయాలు తన విధానాన్ని మార్చుకుంటుందని ఆశించటం తెలివితక్కువ. కాని ఇంతకుముందువలా శ్రీ విల్సన్ పాకిస్తాన్‌పట్ల గాడమైన వక్ర వైఖరి ప్రదర్శిస్తూ, పెద్దపెట్టున ప్రకటనలు చేయకపోవచ్చునని ఆశించవచ్చు.

పైన ఉదహరించిన పరిణామాలకుతోడు ఈ

ఢిల్లీలో 325 మంది అరెస్టు

'బంద్' సందర్భంగా పోలీసుల చర్య

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17: ఢిల్లీ బంద్ రోజున ఏప్రిల్ 19 న రాజధాని నగరంలో రాష్ట్రవ్యతిరేకమైన సంఘటనలు జరుగకుండా నిరోధించే నిమిత్తం ఢిల్లీ పోలీసులు క్రిందటి 36 గంటల్లోనే దాదాపు 325 మందిని నిర్బంధం లోకి తీసుకున్నారు. ముందు జాగ్రత్తకోసం ఎంతో శ్రమ తీసుకున్నట్టు అధికారులు వర్గాలవారు తెలియజేశారు.

అయితే 'బంద్' నాయకులనుగాని, కార్యాచరణ సంఘం సభ్యులనుగాని ఎవరినీ యింతవరకు అరెస్టు చేయలేదు.

నిషేధాజ్ఞలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: ఏప్రిల్ 19 న 'ఢిల్లీ బంద్' సందర్భంగా రాజధానిలో రాళ్ళ పోకలకు, రవాణాను అవరోధం కలగకుండా చూసేందుకు కొన్ని చర్యలు తీసుకున్నారు. క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్ 144 సెక్షన్ క్రింద సభలు, సమావేశాలపై నిషేధాజ్ఞలు విధించారు. ఇవి 48 గంటలపాటు అమలులో వుంటాయి.

బలవంతంగా దుకాణాలను, సంస్థలను మూసివేయించే యత్నాలను నివారించేందుకు యీ ఉత్తరులు నిషేధిస్తున్నాయి.

ఆ రోజున టాక్సీలు, స్కూటరు నడవ వలసిందిగా ఆ శకటాల డ్రైవర్లకు నచ్చజెప్పవలసిందిగాను, ఢిల్లీ రవాణా సంస్థ బస్సులు యథావిధిగా నడిచేటు చూడాలని చీఫ్ కమిషనర్ శ్రీ ఏ. ఎస్. రూ రవాణాశాఖ డైరెక్టర్‌ను ఆదేశించారు.

దక్షిణవియత్నాంలో ఆగస్టులో ఎన్నికలు

సూత్రప్రాయంగా ప్రధాని అంగీకారం: సైగాన్ తదితరచోట్ల ప్రశాంతత

సైగాన్, ఏప్రిల్ 17: దక్షిణ వియత్నాంలో పౌర పాలనను ప్రవేశపెట్టడానికి ఆగస్టు మధ్య ప్రాంతంలో సాధారణ ఎన్నికలను జరపటానికి దక్షిణ వియత్నాం సైనిక ప్రభుత్వం తాత్కాలికంగా అంగీకరించిందని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

మొన్న ప్రధాని శ్రీ కావో, జాతీయ రాజకీయ కాంగ్రెస్ ప్రతినిధుల మధ్య ఈ విషయమై చర్చలు జరిగినప్పుడు ప్రభుత్వం సూత్రప్రాయంగా ఇందుకు అంగీకరించింది.

ప్రభుత్వ డిక్రీలో ఎన్నికలకు పెట్టిన ఆఖరి గడువు కన్నా ఇది దాదాపు ఒకనెల ముందే అవుతుంది. డిక్రీ మూడు నెలలు మొదలు కొని అయిదు నెలలదాకా ఎన్నికలకు గడువు పెట్టింది.

తాత్కాలిక శాసనాన్ని పట్టికి ఆగస్టు 15 వ తేదీన ఎన్నికలు జరగాలని, ఎన్నికల ప్రచారోద్యమం ఆగస్టు 1 వ తేదీ నుండి ప్రారంభం కావాలని పుస్తకాలు వున్నాయి.

బవుస్ చక్రవర్తి వారు తమ లక్ష్యాన్ని సాధించుటంలో ఆందోళనను విరమిస్తూ మొన్న ప్రకటన చేశారు. దీనితో నిన్న సైగాన్ ప్రశాంతంగా వున్నది.

కాని డానాంగ్‌లో దాదాపు రెండువేల మంది ప్రజలు సైనిక ప్రభుత్వం లక్షణం రాజీనామా కోరుతూ ప్రదర్శన జరిపారు. ఎన్నికల డిక్రీని తగులబెట్టారు.

హ్యూ పట్టణం ప్రశాంతంగా వున్నట్టు వార్త వచ్చింది.

వేలాపై వియత్నాంగీలలో జరుగుతున్న పోరాటంలో నిన్న కూడా స్తబ్ధత కొనసాగింది. కాని మొన్న అమెరికా ఎస్—105 విమానాలు 42 మిలిటరీ లారీలను పూర్తిగా ధ్వంసం చేయటమో పాడు చేయటమో జరిగిందని అమెరికా విమానబలం ప్రతినిధి ఒకరు తెల్పారు. ఈ లారీలు మ్యూగీయా కనుమ గుండా వెళ్ళి పోవటానికి ప్రయత్నించినప్పుడు అమెరికా, ఏమానాలు వాటిపై బాంబులను వేశాయి.

అమెరికా నౌకాబలం పైలట్లు కూడా ఉత్తరవియత్నాం పై దాడులను ప్రారంభించారని, వారు రవాణా, సైనిక లక్ష్యాలపై దాడి చేశారని అమెరికా ప్రతినిధి చెప్పారు.

వేలపై దాదాపు 200 మంది వియత్కాంగ్‌లు నిన్న డానాంగ్ విమాన స్థావరానికి నైరుతి దిశన 11 మైళ్ళ దూరంలో అమెరికా మెరైన్ కంపెనీపై కాల్పులు జరిపారు. రెండు గంటలసేపు జరిగిన ఈ సంఘర్షణలో 12 మంది వియత్కాంగ్‌లు మరణించినట్టు తెలుస్తున్నది.

సైగాన్‌కు ఈశాన్యంగా 27F మైళ్ళ దూరంలో వున్న స్పీ ఎన్‌మోన్‌లోకి నిన్న ప్రవేశించారు.

మంత్రపదవులంతో వర్షం కురిపిస్తే మంత్రిపదవి!

బెంగుళూరు, ఏప్రిల్ 17 ఎవరైనా సరే మంత్రాలు వరించి వర్షం కురిపించగలిగితే, వారికి మంత్రి పదవి యిస్తానని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ అన్నారు.

కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ గత సంవత్సరం వర్షాభావం వలన మైసూరులో సహా దేశంలో పలుప్రాంతాలలో దుర్భిక్ష పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. అయితే శర్మాలు పడకపోతే ప్రభుత్వాన్ని నిందించడమెందుకో తనకు అర్థం కావడం లేదన్నారు. ప్రభుత్వం మంత్రం జపించి వర్షాలు కురిపించడం సాధ్యంకాదు గదా! ఒకవేళ ఎవరైనా అలా మంత్ర పటనంవల్ల వర్షం కురిపించగలిగితే, వారికి మంత్రిపదవి యివ్వవచ్చునని శ్రీ కామరాజ్ అన్నారు.

దుర్భిక్షం వల్ల ప్రజలు బాధలకు గురైన విషయం తనకు తెలుసునని, అంతే యీ పరిస్థితిని మరో విధంగా వినియోగించుకోవాలని చేసే ప్రయత్నాలు మాత్రం గర్హనీయమని కాంగ్రెసు అధ్యక్షుడు అన్నారు.

4 వ ప్రణాళికలో నాలుగు నగరాలకు టెలివిజన్ విస్తరణ

బొంబాయి, ఏప్రిల్ 16: నాలుగవ ప్రణాళికా కాలంలో బొంబాయి, కలకత్తా, మద్రాసు, కాన్పూరులకు టెలివిజన్‌ను విస్తరింప చేసే విషయం ప్రభుత్వం ఆలోచనలో వున్నదని కేంద్ర సమాచార, ప్రసారశాఖా మంత్రి శ్రీ రాజబహదూర్ నిన్న యిక్కడ వెల్లడించారు.

ఫోటో టెలిగ్రాఫ్ సర్వీసును త్వరలోనే మద్రాసు నగరానికి విస్తరించనున్నటు తెలిస్తోంది. ప్రస్తుతం యీ సౌకర్యం ఢిల్లీ — బొంబాయి, ఢిల్లీ — కలకత్తాల మధ్య, భారత్—విదేశాల మధ్య వున్నది.

అశోక్ మెహతా అమెరికాయాత్ర

బొంబాయి, ఏప్రిల్ 17: కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ అశోకమెహతా ఢిల్లీనుండి బొంబాయి మీదుగా అమెరికాకు బయలుదేరి వెడుతున్నారు. ఛ్యాళ్ల పగలు ఇచ్చట గడిపి రాత్రికి తిరో ప్రయాణం సాగిస్తారు.

ఢిల్లీనుంచి బయలుదేరేముందు శ్రీమెహతా ఆర్థికమంత్రి శ్రీ శచీన్ చౌదరితో మంతనాల, జరిపారు.

ప్రణాళికల అవసరాలకుగాను 4 వేల కోట్ల రూపాయలు విదేశీ ద్రవ్య సహాయాన్ని కోరుతున్నది. ప్రపంచబ్యాంకు,బుణదాతల బృందం రాష్ట్రాల నుంచి ఇంతటి సహాయాన్ని నాల్గవ ప్రణాళికకుగాను సాధించాలని అనుకుంటున్నది.

చైనావల్ల ఆసియాతో పాటు ఐరోపాకు ముప్పు

ఆస్ట్రేలియామంత్రి హెచ్చరిక: భారత్‌పట్ల రష్యా, అమెరికాలవైఖరిపై చెన్‌యీ విమర్శ

న్యూయార్క్, ఏప్రిల్16: చైనా సైనిక పాటవాభివృద్ధి ఆసియాకు ఎంత ప్రమాదకరమో ఐరోపాకు అంత ఉపద్రవకరమన్న విషయాన్ని కొన్ని ఐరోపా రాజ్యాలు గుర్తించలేక పోయినవని ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి శ్రీ పాల్ హాస్లుక్ నిన్న నిక్కడ పేర్కొన్నారు.

శ్రీ హాస్లుక్ న్యూయార్క్‌లోను, వాషింగ్టన్‌లోను ఐదు రోజులు ఉన్నారు. తన కార్యక్రమం పూర్తి అయినమీదట శ్రీ హాస్లుక్ పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ వియత్నాం యుద్ధంలో తాము పాల్గొనడంచైనాలో శాంతియుత జీవనానికి ముప్పుకాందు దారితీయక తప్పదన్నారు.

భారత్‌పై చైనా దురాక్రమణ

ఉత్తర వియత్నాంనుంచి దురాక్రమణ ఫలితంగానైనా, ఆసియాలో మరెక్కడైనా, ఉదాహరణకు భారత్‌పై చైనా దురాక్రమణను సఫలం చెయ్యనిస్తినా, చైనాతో ముప్పుకాందు శాంతియుత సహజీవనానికి అవకాశాలు ఉండబోవని ఆయన హెచ్చరించారు.

ఆసియాలో ఏమి జరుగుతున్నదో ఐరోపాలో కొందరికే, కొంతమందికే తెలుసునని కూడా శ్రీ హాస్లుక్ అన్నారు.

భారత్‌పట్ల రష్యా మొగ్గు: చైనా ఆరోపణ

అమెరికాపై నిందలు

ఢాకా, ఏప్రిల్ 16: గత సెప్టెంబర్‌లో భారత్, పాకిస్తాన్‌లమధ్య సంఘర్షణ జరిగినప్పుడు సోవియట్ రష్యా అనుసరించిన వైఖరిని చైనా విదేశాంగమంత్రి చెన్ యీ నిన్న నిక్కడ ఖండించారు. చైనాపై దాడికి అమెరికా సన్నాహాలు చేస్తున్నట్లు ఆరోపించారు కూడా.

కాశ్మీర్‌ను భారత్ కలుపుకోడానికి రష్యా మద్దతు యిచ్చినట్లు ఆయన ఆరోపించారు. విస్పష్టక సమర్థనగా వ్యవహరిస్తూ, రష్యా పని చేసిందన్నారు.

చెన్‌యీ మాట్లాడుతూ, చైనా రాజ్యాధినేత లియూ షావోచీకి పాకిస్తాన్ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ స్వాగత మిచ్చారు.

చైనా చుట్టూవున్న ప్రాంతాలపై ప్రాబల్యానికి అమెరికా తెగ ప్రయత్నిస్తున్నట్లు శ్రీ చెన్‌యీ ఆరోపించారు.

కరాచీలో చైనా ఆర్థిక, వాణిజ్య ప్రదర్శనం చూచిన పాకిస్తానీలలో చాలామంది "ప్రేక్షకాభిప్రాయ సంపుటిలో చైనాను తా మెప్పుడూ మరువజాలమని వ్రాసినట్లు నవ చైనా వార్తా సంస్థ ప్రకటించింది.

వ్యవసాయ విక్రయ సంఘం సమావేశం

అధ్యక్షుడుగా సీతయ్య గుప్తా ఎన్నిక

హైదరాబాదు, ఏప్రిల్ 15: శ్రీ కె. సీతయ్యగుప్త 1966—68 సంవత్సరాలకు అగ్రికల్చరల్ మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైనారు.

ఈ వేల 13 వ తేదీన జరిగిన సమావేశంలో అధ్యక్ష పదవికి పోటీ జరిగింది. హైదరాబాదు జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ భోజారెడ్డితో పోటీ చేసి శ్రీ గుప్తా ఎక్కువ మెజారిటీతో ఎన్నికైనారు.

కమిటీ సక్రమంగా, వ్యవసాయదార్లకు, ప్రయోజనకరంగా పని చేసేట్లు కృషి చేస్తామని శ్రీ గుప్తా చెప్పారు. శ్రీ భోజారెడ్డి, గుప్తాను అభినందించారు.

రక్షణసామగ్రి ఉత్పత్తి పెంపుదల ప్రభుత్వసంస్థల వినియోగం

కేంద్రహోంమంత్రి థామస్ వివరణ

కోయంబత్తూరు, ఏప్రిల్16: దేశంలో రక్షణ సామగ్రి ఉత్పత్తి పెంచడానికి రక్షణ ఉత్పత్తి శాఖవారు గల పారిశ్రామిక సంస్థలేగాక ఇతర ప్రభుత్వరంగ సంస్థల ఉత్పాదక శక్తిని కూడా పూర్తిగా వినియోగించుకోవడానికి గల అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తోందని ఆశాఖ సహాయమంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ నేడు విలేకరులకు తెలియజేశారు ఇటీవలి భారత—పాకిస్తాన్ సంఘర్షణ సందర్భంలో కలిగిన అనుభవాల దృష్ట్యా ఇది అవసరమయిందని తెలిపారు.

శ్రీ థామస్ యింకా యిలా అన్నారు—: "నాకలకు కా లనిన డీసెల్ ఇంజన్ల నిర్మాణంలో రాంచీలోని భారీ ఇంజనీరింగు సంస్థ చాలా ముఖ్యమయిన పాత్రవహించగల విధంగా ప్రభుత్వం తగు చర్యలుతీసుకున్నది. మొదట్లో ఎమ్మూరు వద్ద (మద్రాసు సమీపాన) ఈ ఫ్యాక్టరీ స్థాపించాలనుకున్నాం. కాని ఇప్పుడు ఆ ప్రతిపాదన విరమించుకున్నాం. జర్మన్ సహకారంతో ఈ డీసెల్ ఇంజన్ల నిర్మాణానికి కలకత్తాలోని 'గార్డన్ రీచ్ వర్క్‌షాప్'తో ఈ భారీ ఇంజనీరింగు సంస్థకు సంబంధం కలుపబడుతుంది. ఫ్యాక్టరీసిస్థల నిర్ణయం ఇంకా చేయవలసి వున్నది. అయినా కూర్పు విభాగం భారీ ఇంజనీరింగు సంస్థకే అనుబంధింపబడవచ్చు. ది అవసరమయిం చిన్న చిన్న సామగ్రిని తయారు చేస్తుంది."

"తిరుచి ఆయుధకర్మాగారంలో ప్రస్తుతం నిర్మాణమవుతున్న సామగ్రి గది— టూల్ రూం— ఇక మూడువేలల్ల పని ప్రారంభిస్తుంది. ఫ్యాక్టరీలో ఉత్పత్తి ఈ ఏడవ ఆఖరులోగానే ప్రారంభం కాగలదు."

"నీలగిరిలోని అరవంగాడు వద్ద గల కోర్డ్ యిట్ ఫ్యాక్టరీ ఆధునికీకరణ, విస్తరణ కు అవకాశం కలదు. దేశంలో రక్షణ ఉత్పత్తి కార్యక్రమం చురుకుగా, తృప్తికరంగా అమలు జరుగుతున్నది."

ప్రతి 50 మైళ్లకు విశ్రాంతి భవనాలు

రోడ్డురవాణాసంస్థ ఆలోచన: టాక్సీసర్వీసుకు వి. బి. రాజు ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 16: ప్రయాణికులేగాక, బస్సు సిబ్బంది కూడా కొద్ది నిమిషాలు విశ్రాంతి తీసుకునే నిమిత్తం ప్రతి 50 మైళ్లలో 'విశ్రాంతి భవనాల' ను నిర్మించ దలచుకున్నటు రోడు రవాణాకార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ వి. బి. రాజు చెప్పారు.

నేడు సెంట్రల్ డిస్ట్రిక్టు బస్సుడిపో వద్ద విశ్రాంతి మందిరం గదులకు ప్రారంభోత్సవంచేస్తూ, ప్రస్తుతపు సిటీ డిపోను ఏప్రిల్ 25 న చార్మినార్‌కు మార్చనున్నటు గొలిగూడాలోని డిపోను జిలా మార్గాల బస్సుల డిపోగా ఉపయోగించనున్నటు శ్రీ రాజు తెలియజేశారు.

విశ్రాంతి భవన్ ప్రారంభోత్సవానికి ఉపసభాపతి శ్రీ వాసుదేవనాయక్ అధ్యక్షత వహించారు.

టాక్సీ సర్వీసుకు కూడా ప్రారంభోత్సవం జరుగుతున్నందున ఈ రోజు రోడు రవాణా సంస్థ చరిత్రలో చారిత్రాత్మకమైన దినం అని శ్రీ రాజు చెప్పారు. దూరంనుంచి వచ్చేవారికి డిపోలోనే టాక్సీలు దొరుకుతాయని అన్నారు. ప్రస్తుతం ఆరు టాక్సీలతో సర్వీసు ప్రారంభమవుతున్నదనీ, అర్థికవనతినిబట్టి వాని సంఖ్యను అధికం చేయనున్నటు చెప్పారు.

జంట నగరాల్లో చార్మినార్, అల్వాల్, తార్‌నాకా దిల్ సుక్‌నగర్‌లలో డిపోలను ప్రారంభించనున్నట్లు శ్రీ రాజు తెలియజేశారు.

శ్రీ రాజు ఇంకా యిలా చెప్పారు: "ప్రతి 50 మైళ్లలో విశ్రాంతి భవనాలను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. ఇందువలన ప్రయాణికులకేగాక, సిబ్బందికి కూడా కొద్ది కాలం విశ్రాంతి తీసుకునే వీలు ఏర్పడుతుంది. దూరపు ప్రయాణాల సర్వీసులనుంచి ఆదాయం వస్తున్నందున ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించవలసిన విధి తమపై వున్నదని భావించి ఈ పథకమును ప్రారంభించదలచాం. ఆదాయం 1964—65 లోని రు. 10 కోట్లు 1965—66లో రు. 12 కోట్లువరకు ఉండవచ్చును. అదనంగా వచ్చే రు. 2 కోటను ఎక్సయిజు సుంకాలు, పన్నులు, సిబ్బందికి కరువుభత్యం వగైరాలకింద ఖర్చు చేయవలసి వుంటుంది."

సంవత్సరానికి రు. 4 కోట్లు ప్రభుత్వానికి పన్ను చెల్లిస్తున్న పరిశ్రమ ఇది ఒక్కటే నని శ్రీ రాజు అన్నారు.

శ్రీ వాసుదేవ నాయక్ ప్రభుత్వరంగం పరిశ్రమబాగాపనిచేస్తున్నందుకు కార్పొరేషన్‌ను అభినందించారు.

ఎ్జిక్యూటివు ఆఫీసరు శ్రీ వి. పి. రామారావు మాట్లాడారు. పి. ఆర్. ఒ. శ్రీ జె. జగన్నాథం వందన సమర్పణ చేశారు.

ఓపాన్ సహకారంతో హైదరాబాద్‌లో 'వైర్'ల పరిశ్రమ

హైదరాబాద్, ఏప్రిల్ 16: జపాన్ కంపెనీ సహకారంతో హైదరాబాద్‌లోని ఉప్పల్ రోడ్డులో ఎలెక్ట్రికల్ వైండింగ్ వైర్పు పరిశ్రమ ఏర్పడనున్నది. రు. 500 లక్షలు ఖర్చు అయ్యే ఈ పరిశ్రమలో ఉత్పత్తి 18 నెలల్లో ప్రారంభం గానున్నది.

రాష్ట్రంలో ఇల్లాంటి పరిశ్రమ ఏర్పడటం ఇదే ప్రథమం అనీ, ఈ కర్మాగారమను ఏర్పాటు చేయనున్న గంగప్ప కేబుల్సు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ టి. జి. నాయుడు, డైరెక్టర్ శ్రీ రామారావు మాచ్చ నిన్న పత్రికా ప్రతినిధులతో చెప్పారు. అనేక విద్యుచ్ఛక్తి పరిశ్రమల అభివృద్ధి వైండింగ్ వైర్పుపై ఆధారపడివుందని వారు అన్నారు. ఇప్పుడు ఈ పరిశ్రమ స్థాపనకు లైసెన్సు లభించింది.

ఈ తీగెలకు దేశంలో గిరాకీ ఎక్కువగా వున్నదనీ, దిగుమతి చేసుకుంటున్నట్లు ఈ ఫ్యాక్టరీ స్థాపనవల్ల విదేశీద్రవ్యం పొదుపు కాగలదని వారు అన్నారు.

యంత్రాల దిగుమతి నిమిత్తం భారత ప్రభుత్వంవారు 10.5 లక్షల రూపాయల విదేశీ ద్రవ్యాన్ని విడుదల చేశారు. మరో అంత మొత్తం రావటానికి సిద్ధంగావుంది. ఆధునిక పరికరాలను అమరుర్చున్నందున ఈ పరిశ్రమ ద్వారా వందమందికి మాత్రమే ఉద్యోగావకాశాలు ఉన్నాయి. రాగి బదులుగా అల్యూమినియం వాడే అవకాశం ఉన్నందున ముడి వస్తువులను సులభంగా సేకరించవచ్చునని కంపెనీ విశ్వసిస్తున్నది.

ఉత్తర దక్షిణ అమెరికాలమధ్య రస్తా

అధ్యక్షుడు జాన్సన్ అభిలాష

మెక్సికోసిటీ, ఏప్రిల్ 16: ఉత్తర, దక్షిణ అమెరికాలమధ్య రస్తా వేయించటం తమ ఆశయమని అధ్యక్షుడు జాన్సన్ నిన్న నిక్కడ అబ్రహాం లింకన్ విగ్రహావిష్కరణ సందర్భంలో అన్నారు.

ఈ రస్తా పనామా, కొలంబియాలమధ్య నున్న కొండల అవుతలోకూడిన ప్రదేశం గుండా వేయవలసివుంది.

అమెరికా, దక్షిణ అమెరికా దేశాల అధ్యక్షుల సమావేశం జరగాలన్న ఆర్జెంటైనా అధ్యక్షుని ప్రతిపాదనను శ్రీ జాన్సన్ బలపరిచారు.

కాకినాడలో పారిశ్రామిక ప్రదర్శన

హైదరాబాదు, ఏప్రిల్ 15: హైదరాబాదులోని ప్రదర్శన సంఘం ఆధ్వర్యాన కాకినాడలో మేనెల 9 నుంచి 31 వ తేదీవరకు పారిశ్రామిక ప్రదర్శన జరుగుతుంది.

కలెక్టరు అధ్యక్షుడుగా అధికారులతోను, అనధికారులతోను ఒక సంఘాన్ని ఏర్పాటు చెల్లడించారు.

హిందూస్తాన్ యంత్ర పరికరాలు

ఉత్పత్తి విస్తృతి చిన్న కారు పథకానికి అవకాశం

(స్వకీయ విలేఖరి)

బెంగుళూరు, ఏప్రిల్ 15: కార్లు, స్కైళ్ళు, రిఫ్రిజరేటర్లు, ఎలక్ట్రిక్‌మోటార్లు వంటి ప్రజోపయోగకరమైన పరిశ్రమలకు వనికి రాగల మేలి రకం యంత్రాలను హిందూస్తాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీ త్వరలో ఉత్పత్తి చేయనున్నది.

అనేక తరగతుల యంత్రాలను ఉత్పత్తి చేసే నిమిత్తం వాలను విదేశీ కంపెనీలతో ఈ సంస్థ ఒప్పందాలు చేసుకొన్నది.

హిందూస్తాన్ యంత్ర పరికరాల కర్మాగారం మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్. ఎమ్. పాటిల్ తమ సంస్థ కార్యకలాపాలను సింహావలోకనంచేస్తూ, ఒకటి రెండు సంవత్సరాలలో మేలిరకం ఆటోమాటిక్ యంత్రాలను పూర్తిగా భారతదేశంలోనే తయారు చెయ్యదీలవుతుందన్నారు.

ఇచ్చట యంత్రోత్పత్తి ముమ్మరంగా జరుగగానే కార్లు, స్కైళ్ళు, రిఫ్రిజరేటర్లు, ఎల్క్ట్రిక్ మోటార్లువంటి పరిశ్రమల అవసరాలు తీరగలవని చెప్పారు.

చిన్నకారు ప్రాజెక్టుకు తిరిగి అవకాశాలు లభించగలవని శ్రీ పాటిల్ అన్నారు.

హైదరాబాద్ సంస్థ

హైదరాబాద్‌లోని హిందూస్తాన్ యంత్ర పరికరాల కర్మాగారంలో ఉత్పత్తి ఆశించిన మేరకు లేదన్నారు. అచ్చట నీటికొరత, విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడి వున్నదన్నారు.

ఇచ్చట గడియారాల ఫ్యాక్టరీలో కూడా విదేశీ మారకద్రవ్యలోపంవల్ల ఉత్పత్తిలక్ష్యాలు నెరవేరలేదని చెప్పారు. మూడు లక్షల గడియారాలు లక్ష్యంకాగా 1,96,000 మాత్రమే తయారైనవన్నారు.

ముఖ్యమంత్రికి అభినందన సభ

ఉర్దూకు చట్టబద్ధమైన రక్షణలు కల్పించినందుకు

హైదరాబాదు, ఏప్రిల్ 13: రాష్ట్రంలో ఉర్దూభాషకు చట్టబద్ధమైన రక్షణ కలుగజేసినందుకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి అభినందనలు తెలిపేందుకు ఈనెల 27 న ఇక్కడ జరిగే సభకు కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీఅహ్మద్ అధ్యక్షత వహిస్తారు.

ఈ సభ ఏర్పాట్లను గురించి చర్చించేందుకు వివిధ సాహిత్య, సాంస్కృతిక సంస్థలు జరిపిన సమావేశం అనంతరం పై విషయాన్ని శాసనసభ్యుడు శ్రీ ఎం. ఎ. రషీద్ తెలియజేశారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎం. ఎ. (ఉర్దూ) పరీక్షలో ప్రథములుగా ఉత్తీర్ణులయిన విద్యార్థికి బంగారపు మెడలను బహూమానం ఇవ్వాలని సంఘం నిశ్చయించినట్లు శ్రీ రషీద్ చెప్పారు. ఈ సభలో మొదటి బహుమతిని ఇస్తారు. ప్రతి సంవత్సరం ఈ బహుమతి ఇచ్చేందుకు అవసరమైన ధనాన్ని విశ్వవిద్యాలయ అధికారులకు అందజేస్తారు.

పత్రికాస్వాతంత్ర్య రక్షణలో ప్రభుత్వ సహకారం

ఎ. కె. జైన్ విజ్ఞప్తి: భాషాపత్రికలపట్లు ఎక్కువ శ్రద్ధ చూపవలసిన సమయం వచ్చినట్లు వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: పత్రికా స్వాతంత్ర్యాన్ని కాపాడడంలో ప్రభుత్వ సహకారం అవసరమని అఖిలభారత వార్తాపత్రికా సంపాదకుల మహాసభ అధ్యక్షులు శ్రీ ఏ. కె. జైన్ నేడిక్కడ అన్నారు.

మహాసభ అధ్యక్షోపన్యాసమిస్తూ ఉన్నత ఆదర్శాలతో పెరిగిన ప్రజాతి ఇందిరాగాంధి ఆధ్వర్యాన ఏర్పడిన నూతన ప్రభుత్వం స్వాతంత్ర్యం ప్రజాస్వామ్యం అనే ఈ జ్యోతిని కొనసాగించగలదన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

శ్రీ జైన్ రెండవసారిగా మహాసభకు అధ్యక్షులుగా ఎన్నికైనారు. తమ ప్రసంగంలో ప్రభుత్వం నుంచి ఎట్టి సహకారాన్ని ఆశిస్తున్నామో అట్టి సహకారాన్నే తాము కూడా ప్రభుత్వానికి ఇవ్వగలమని హామీ నిచ్చారు. అనేక సేవా సమాజాలలో కూడా సేవ్యగల పత్రికలు ప్రభుత్వ అదుపు ఆజమాయిషీలకు అతీతమయినవని కావన్న సంగతి గట్టిగా తెలుసనీ, అది దృష్టిలో వుంచుకునే సహకరించడం జరుగుతుందనీ శ్రీ జైన్ వివరించారు. అనేక కారణాల మూలంగా ప్రభుత్వానికి పత్రికలకు మధ్య సహకారం అతి సన్నిహితంగా వుంటూ వచ్చిందన్నారు.

అత్యవసర స్థితిలో పత్రికల స్థానం గురించి మాటాడుతూ పత్రికలకు పూర్తి అడ్డులేని, స్వాతంత్ర్యం ఇవ్వాలని ఎవరూ కోరరని, అత్యవసర స్థితిలో కొన్ని పరతులకు కటు బడి వుండాలని చెప్పారు. అది సాంఘికంగా అవసరమన్నారు. కాని పత్రికలు సాంఘిక నిర్బంధాలకు లోబడి పని చేస్తూనే అనేక మయిన విధులు బాధ్యతలు కూడా నిర్వర్తించాయని, సరయిన వాతావరణం సృష్టికి అవి సహకరిస్తూనే వచ్చాయని చెప్పారు. అయితే అదే సమయంలో పత్రికలు కూడా కొన్ని ఫిర్యాదులు చేసే సందర్భాలు ఏర్పడిన వన్నారు. ఒకసారి ప్రెస్సార్‌షిప్ ఉత్తర్వులు కేంద్ర అత్యవసర పత్రికా సలహాసంఘానికి నివేదించకనే జారీ అయినదని, ఈ మహాసభ జోక్యంతో మామూలు స్థితి తిరిగి ఏర్పడిందనీ తెలిపారు.

"పత్రికలు ప్రారంభించాలంటే అయ్యే ఎక్కువ ఖర్చు కూడా దృష్టిలో వుంచుకోవాలి. ఆర్థిక సాతంత్ర్యం మించి మరేదీ కూడా బలమయిన విధంగా పత్రికా సాతంత్ర్యాన్ని గురించి హామీ నివ్వలేదు. కనుక అడ్వర్టయిజుమెంటు అనేవి చాలాముఖ్యం. అవే పత్రికలు నిలవడొక్కడానికి దోహదమిస్తాయి,

అభివృద్ధి చెందే ఆర్థిక వ్యవస్థలో విస్తరిస్తున్న పత్రికా వ్యవస్థలో ఈ అడ్వర్టయిజింగ్ విషయమై ప్రభుత్వము, పరిశ్రమలు కూడా తగు శ్రద్ధ వహించాలి. దీనికి సంబంధించిన ఏ విధానమయినా పలుకుబడి ప్రచారం గల విస్తరిస్తున్న దేశభాషా పత్రికల ప్రయోజనాల దృష్ట్యానే జరగాలి. ఈ భాషా పత్రికల విషయంలో ఈ మహాసభ నాటి సరూపం ప్రచురణ వ్యవధి, భాష, సాంకేతికగా ఎట్టి తేడా లనూ చూపలేదు. కాని ఇప్పుడు ఈ భాషా పత్రికల ప్రాముఖ్యం పెచ్చింది. వార్తాపత్రికల రిజిస్ట్రారు 9 వ నివేదికలో పేర్కొన్న విషయాలుచూడగా ఇక వీటిపట్ల ఎక్కువ శ్రద్ధ చూపవలసి వున్నటు విదితమవుతున్నది."

శ్రీ జైన్ కీ. శే. శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని స్మరిస్తూ ఆయన పత్రికా స్వేచ్ఛను ఎంతగానో హర్షించేవారని, సమర్థించేవారని, ప్రశంసించారు. ఆయన ప్రజల మనిషి అనీ, దేశం యొక్క జాతి యొక్క మంచినే సర్వదా కాంక్షించారని వర్ణించారు. కేంద్ర అత్యవసర పత్రికా విషయాల సలహాసంఘం జయప్రదంగా పని చేస్తున్నదంటే అందుకు శాస్త్రిజీ కారణమని చెప్పారు. ప్రజాస్వామ్యం జయప్రదం కావాలంటే బాధ్యత, దూరదృష్టి, వివేకం గల నాయకులు అవసరమని సూచించారు. కొద్ది మంది స్వార్థపరుల జోక్యం, ఆలక్ష్యం ఫలితంగా పత్రికా సాతంత్ర్యం హరించుకుపోనివ్వరాదని హెచ్చరించారు.

భారత్ - అమెరికా సంస్థ ప్రతిపాదనలు

కేంద్ర ప్రభుత్వం అత్యున్నత స్థాయిలో ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: భారత్—అమెరికా సంస్థకు సంబంధించిన కొన్ని ప్రతిపాదనలను కేంద్రప్రభుత్వం నిన్న అత్యున్నత స్థాయిలో ఆమోదించింది. ఈ సంస్థను వెనక్కొట్టానికి అమెరికా ప్రభుత్వం 30 కోట్ల డాలర్ల సహాయాన్ని యిస్తున్నది.

ఇప్పుడ కేంద్రం ఆమోదించిన ప్రతిపాదనల ప్రకారం ఈ సంస్థ నిర్వహణలో ఉభయ ప్రభుత్వాలకు సరిసమాన ప్రాతినిధ్యం వుంటుంది.

ప్రభుత్వం ఎరువుల ఫ్యాక్టరీల స్థాపనలో విదేశీ పెట్టుబడి విషయమై అవలంబించవలసిన విధానాన్ని గూర్చి చర్చించినట్టు తెలుస్తున్నది.

ప్రణాళికామంత్రి శ్రీ అశోకమెహతాకు తగు ఆదేశాన్ని యివ్వటానికి ఈ చర్చలు జరిగాయి. శ్రీ మెహతా త్వరలో అమెరికా వెళ్తున్నారు.

ఎరువుల ఫ్యాక్టరీలను స్థాపించటంలో విదేశీపెట్టుబడిదార్లకు ఎక్కువ వాటాలు వుండాలని ప్రభుత్వం భావిస్తున్నది.

మా పురోగమనమునందొక ప్రధాన ఘట్టం

ది ఇండియన్ మెడికల్ ప్రొక్షిషనర్స్ కో ఆపరేటివ్ ఫార్మసీ & స్టోర్స్ లిమిటెడ్,

మద్రాసు-20

విజయవాడ సమీపమందలి తాడేపల్లి యందున్న మా కొత్త రీజనల్ ఆఫీసు భవనమును

గౌ॥ శ్రీ కే. బ్రహ్మానందరెడ్డిగారు

(ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి)

తేదీ 18 ఏప్రిల్ 1966 సోమవారం ఉ॥ 9 గంటలకు

ప్రారంభించెదరనియు

గౌ॥ డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్యగారు

(ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ మంత్రి)

అధ్యక్షత వహించెదరనియు

ప్రక

నిగ్రహంతో విద్యుక్త ధర్మ నిర్వహణ

పోలీసు సిబ్బందికి ముఖ్యమంత్రి ఉద్బోధ

గుంటూరు, ఏప్రిల్ 15: పోలీసు సిబ్బంది బాధ్యతలు క్లిష్టమైనవీ, సున్నితమైనవీ అయిన పని, ఒక్కొక్కసారి శాంతి భద్రతల నిర్వహణలో మాకు విదంగిపెట్టక, అనిష్టత కలిగించేవిధంగా వ్యవహరించవలసి ఉంటుందని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇవాళ ఇక్కడ పేర్కొనగలిగారు.

పోలీసు సిబ్బంది తమ విధులను నిగ్రహంతోను, ప్రజల సంతోషంతోను నిర్వహించాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి వేలి ఉదయం ఇక్కడ పోలీసు బారక్సు వద్ద స్వగృహ శంకుస్థాపన ఉత్సవానికి అధ్యక్షత వహించిన సందర్భంలో విజ్ఞప్తి చేశారు. అంతకుముందు శ్రీమతి రాధమను బ్రహ్మానందరెడ్డి గృహ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.

పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. కె. కె. పంబియార్ స్వాగతం చెబుతూ, సమీపకాలంలో పోలీసు కుటుంబాల సంక్షేమ నిధి తాను దాదాపు రూ. 3 లక్షలు వసూలు చేయగలిగామని చెప్పారు. పోలీసు కుటుంబాల సంక్షేమ నిధి సంఘానికి (పోలీసు లక్ష్మి) పంబియార్ అధ్యక్షులు. ఈ నిధిలో తాము గుంటూరు, నెల్లూరు, కాకినాడ, వరంగల్‌లో వసతి గృహాలు నిర్మించడానికి సంకల్పించినట్లు శ్రీ పంబియారు పేర్కొన్నారు.

శ్రీ పంబియార్ చేసిన విజ్ఞప్తికి ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, పింగళిగిరి క్షయ ఆస్పత్రిలో టి. బి. వార్డు నిర్మాణానికి రూ. 25 వేలు మంజూరు చేస్తామని లోగడ ముప్పిరి పోలీసు అధికారులు జరుగుతుందని చెప్పారు.

ఈ వసతిగృహం, విధి నిర్వహణలో ఏణ జరించిన, లేదా అంతర్యుద్ధాలలో పడి విరమణ చేయనున్న పోలీసు సిబ్బందియొక్క పిల్లలకు ఉద్దేశించబడినది. దీని నిర్మాణానికి లక్ష రూపాయలు ఖర్చు కాగలదు. 1963 లో ఇక్కడ ఆర్డ్ భవనంలో వసతి గృహం ఏర్పాటు చేశారు.

ఇంతకుముందు ఇక్కడ కృష్ణాశ్రమం హరిజన కుటీర పరిశ్రమల సంస్థలో స్పిన్ నూట్పాల విభాగానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఆ సందర్భంలో మాట్లాడుతూ, వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాముఖ్యం ఇస్తున్నదని, వ్యవసాయానికి పనికివచ్చే యంత్రాలు రైతులు అభివృద్ధిచేసే ప్రైవేట్, ప్రభుత్వ రంగం పెట్టుబడిదారులకు ప్రభుత్వం సహాయం చేస్తుందని అన్నారు. శ్రీ మతి సుందరమ్మ (సేవాలింగ్ ట్రస్టీ) స్వాగతం చెప్పారు.

శ్రీ మాధవపెద్ది రాధాకృష్ణమూర్తి సభకు సమర్పణ చేశారు.

డీసెల్ పూనె కొరత వల్లరైతులఅగచాట్లు

ప్రభుత్వానికి శాసనమండలి సభ్యుడు శ్రీ శెట్టి విజ్ఞప్తి

అనంతపురం, ఏప్రిల్ 15: జిల్లాధారములు తక్కువగా నున్న అనంతపురం జిల్లాలో బావుల సిద్ధమే శరణ్యముగా రైతులు బావులు త్రవ్వించుకొని ఆయిల్ ఇంజన్లు పంపుసెట్లు సమకూర్చుకొని పంటలు పెట్టుచున్నారు. ప్రభుత్వము గూడ వారిని ప్రోత్సహించి బావులు తవ్వుకొనుటకు సబ్సిడీ ఇంజన్లు, మోటార్లు కొనుటకు అప్పులు ఇచ్చినది. కాని ఇప్పుడు ఇంజన్లు నడుపుటకు కావలసిన డీసెలు ఆయిల్ కరవైనది. కరెంటు కట్ విషయము సరే. డబ్బులు పెట్టుకొని రైతులు పూనె కొరకు ప్రతి డీలరు వద్దకు వెళ్లి ప్రాధేయ పడుచున్నాడు. కాని డీలర్లకు తగినంత సప్లయ్ కావడము లేదట. రైతులు నిరాశతో వెనుదిరుగు చున్నారు. మామూలు ఉత్పత్తి ఆటంకము కలుగుచుండ ఇంక ప్రభుత్వము తలపెట్టిన ఆహార అధికోత్పత్తికి మార్గమేది. కాబట్టి ఆయిల్ కంపెనీలతో ప్రభుత్వము వారు సంప్రతించి రైతులకు కావలసినంత సప్లయ్ చేయవలెనని శ్రీ మేడా సుబ్బయ్య శెట్టి ఎం. ఎల్. సి. గారు రాష్ట్ర ఆహారమంత్రికి తంతి ద్వారా విజ్ఞప్తి చేసిరి (స్వ.వి.)

పురపాలక సంస్థల మంత్రి శ్రీ ఎన్. చెంచురామానాయుడికి పౌరుల తరఫున పురపాలక సంఘంవారు 10 వ తేదీన సన్మానంచేశారు. చెయిర్మన్ ఖుద్దూస్ సన్మాన పత్రం సమర్పిస్తున్న దృశ్యం.

ఆకాశవాణి

(తెలుగులో వార్తలు: ఉ: 7; మ: 1-50; సా: 7, ఆంగ్లంలో వార్తలు: ఉ: 8; మ: 1-30; సా: 6; రా: 9.

మంగళ వారం ఏప్రిల్ 19

హైదరాబాదు—ఏ
405.4 మీటర్లు

ఉ. 6-30 వందేమాతరం 6-45 (విజయవాడనుండి రిలే) 6-55 సూక్తి ముక్తావళి 7-15 (విజయవాడనుండి రిలే) 7-30 వీణ: నిలయ విద్వాంసుడు 7-45 సుబ్రహ్మణ్య సంగీత్: 8-15 సంకీర్తనం 8-30 విజయవాడవారి 9-00 వాతావరణ సూచన.

మ. 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 (విజయవాడనుండి రిలే) 2-00 వాతావరణ సూచన 2-01 సుగం సంగీత్: 2-20 నిర్మలాదేవి, రామారావు.

సా. 5-30 స్థానిక ప్రకటనలు 5-35 విజయవాడవారి 6-05 ప్రాంతీయవార్తలు (ఉర్దూ) 6-15 ప్రాంతీయవార్తలు 6-25 ప్రస్తుతాంశం 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-15 (విజయవాడనుండి రిలే) 7-25 ముఖ్యప్రకటనలు, విరామ సంగీతం 7-30 రేడియో వార్తాహిని 7-45 మన ఇరుగు పొరుగుల సంస్కృతి 7-55 విరామ సంగీతం 8-00 మీరు కోరినపాటలు 8-40 గులాం జాఫర్ ఖాన్, సారంగి 9-30 విజయవాడవారి 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాదు—బి

కడప
(333.3 మీటర్లు
విశాఖపట్నం
(322.6 మీటర్లు
సా. 5-30 నుండి రా. 9-30 వరకు

(89.42 మీ)

ఉ. 6-30 ఎ వారి 7-45 ప్రసార సమాప్తి.

8-00 ఎ వారి 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ. 12-30 ఎ వారి 2-10 వీణ: నిలయ విద్వాంసుడు 2-30 ప్రసార సమాప్తి.

సా. 5-30 ఎ వారి 7-15 ఎ వారి 8-30 సుబ్రహ్మణ్య సంగీతం 8-50 ఎ వారి 9-30 ఎ వారి 10-35 ప్రసారసమాప్తి.

విజయవాడ
(357.1 మీ)

ఉ. 6-30 వందేమాతరం 6-45 భక్తిరంజని 6-55 సూక్తి ముక్తావళి 7-15 ప్రాంజలి 7-30 సంగీత శిక్షణ 7-45 క్లారినెట్, వేణువు: 8-30 పి. వసుంధరదేవి.

మ. 12-30 హైదరాబాద్‌నుండి రిలే 1-00 వనితావాణి 2-00 వాతావరణ సూచన.

సా. 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం 5-45 పురాణ కాలక్షేపం 6-05 వాద్యబృందం 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రస్తుతాంశం 6-30 (హైదరాబాదునుండి రిలే) 7-15 దీక్ష 7-25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం 7-30 (హైదరాబాద్‌నుండి రిలే) 7-45 చిత్ర తరంగిణి 8-00 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-15 హిందీలో కార్యక్రమము 8-45 విరామ సంగీతం 9-30 రామ నీ సమాన మెవరు 10-35 ప్రసార సమాప్తి.

మద్రాసు—ఏ
416.7 మీటర్లు

ఉ. 6-00 వందేమాతరం 6-05 ఆర్. కమల 6-35 నేటి కార్యక్రమ వివరణ, వాతావరణ సూచన 6-45 తుదిప్పాడల్‌గల్ 6-55 అరుల్‌వాక్కు 7-00 సంగీత మంజరి 7-30 సంగీతామృతం 8-15 కాదల్ చక్రం నాటిక (తమిళం) 9-15 వాద్యసంగీతం 9-45 ఆర్. కమల 10-15 మెల్లిసై: గోష్ఠిగానం 10-30 మధుర గీతం 11-00 ప్రాంతీయ సెయ్‌దిగల్.

మ. 12-00 (తిరుచ్చినుండి రిలే) 12-30 ఎస్. గణేశ్ 1-00 నూదర్ నిగప్చి 1-40 వాద్యగోష్ఠి

సా. 5-30 ఎస్. రవీంద్రన్: వీణ 6-05 ప్రాంతీయ సెయ్‌దిగల్ 6-15 సెయ్‌ది కురిప్పుగల్ 6-20 చిత్రగానం 6-40 పాడునోక్కు 6-45 నాటిక (తమిళం) 7-00 మధురగీతం 7-30 (తిరుచ్చినుండి రిలే) 8-00 ఎస్. గణేశ్ 8-30 శ్రోతల కోరిక పాటలు 9-15 (తిరుచ్చినుండి రిలే) 10-30 చిత్రగానం 11-00 టి. వి. రత్నం 12-00 ప్రసార సమాప్తి.

మద్రాసు—బి
(211.3 మీ)

ఉ. 6-00 ఎ వారి 7-15 మెల్లిసై: అంజలీగీతం 7-30 ఎ వారి

మ. 12-00 ఎ వారి 1-00 పాశ్చాత్య సంగీతం 2-00 వాతావరణ సూచన

సా. 5-30 పాశ్చాత్యసంగీతం 6-05 ఎ వారి 6-20 స్థానిక ప్రకటనలు 6-40 ఎస్. రవీంద్రన్: వీణ 7-15 సాగరాసుట ఎలా మానుటవర్ణ (తెలుగు 7-30 గీత మాలిక 8-00 ఎ వారి 8-40 విరామ సంగీతం 9-30 పాశ్చాత్యసంగీతం 10-35 ప్రసారసమాప్తి.

హైదరాబాద్, ఏప్రిల్ 13: బియ్యం బ్లాక్‌మార్కెట్ వ్యాపారం సాగిస్తున్నందుకు, 72 దొంగ రేషను కార్డులు కలిగివున్న వేరానికి అపరాధ నిరోధకశాఖవారు ఇతబర్ చౌకలోని కిరాణా దుకాణాదారు ఖాజియా మొయినుద్దీన్‌కు అప్పగించారు. ఈ దొంగకార్డులపై 2 వేల యూనిట్ల ఆహార ధాన్యాలను అతను సేకరించటానికి వీలవుతుందని తెలుస్తోంది.

మొయినుద్దీన్ పూర్వచరిత్ర గురించి దర్యాప్తు చేస్తున్నారు.

చైనాతో సత్సంబంధాలే అమెరికా అభీష్టం

అయితే దూర ప్రాచ్యంలో పెకింగ్ ఆటలను అరికట్టాలని డీన్ రస్క్

వాషింగ్టన్, ఏప్రిల్ 17: అమెరికా చైనాతో సత్సంబంధాలను కోరుతున్నదని, అయితే దూరప్రాచ్యంలో చైనీయుల హింసాకాండనూ, తత్సమ్యలనూ అరికట్టాలని వాంఛిస్తున్నదని, అమెరికా విదేశాంగ కార్యదర్శి శ్రీ డీన్‌రస్క్ వెల్లడించారు.

నిన్న జరిగిన అమెరికా ప్రతినిధుల సభ దూర ప్రాచ్య వ్యవహారాల ఉపసంఘపు సమావేశంలో తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ శ్రీ రస్క్ చైనాలోని యువ నాయకులు విషయంలో మావో సే తుంగ్, తదితర పీకింగ్ నాయకులు ఆందోళన చెందుతున్నారని, తాము అనుసరిస్తున్న విప్లవాత్మక విధానాలను ఈ యువక నాయకులు అదే పట్టుదలతో, ఉత్సాహంతో కొనసాగించకపోవచ్చని భయపడుతున్నారురని అభిప్రాయపడ్డారు.

ఇదిలోగా చైనా ప్రవేశాన్ని అమెరికా ఇప్పుడు కూడ వ్యతిరేకించగలదనీ, కమ్యూనిస్టు చైనా ప్రమాదాలనుండి తాయ్‌వాన్‌ను రక్షించగలదని శ్రీ రస్క్ అన్నారు.

చైనాదూరాక్రమణకు వ్యతిరేకంగా సహాయం కోరిన మిత్ర దేశాలకు సహాయం చేయటం, అభివృద్ధి చెందుతున్న దేశాలకు సహాయం కొనసాగే చటం ధర్మోజా రక్షణ విషయంతో అంగీకరించిన బాధ్యతలను నిర్వర్తించటం అమెరికా విధానమని శ్రీ రస్క్ వివరించారు.

అయితే చైనా ప్రధాన భూభాగంపై అమెరికా దాడి చేయ నుద్దేశించటం లేదని మరోసారి పీకింగ్‌కు హామీ యివ్వగోరుతున్నామనీ, అంతేకాక అమెరికా చైనాల శత్రుత్వం నిరవధికమైనదనే భావానికీ, తప్పనిసరి అనే భావానికీ స్వస్తిచెప్పాలని కూడ కోరుతున్నామనీ శ్రీ రస్క్ వివరించారు.

కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కూలద్రోయాలనికానీ, లేక దానితో యుద్ధం చేయాలనికానీ తాను కోరటంలేదని అమెరికా పీకింగుకు తెలియజేసినట్లు శ్రీ రస్క్ వెల్లడించారు.

చైనా అధినత్వానికి సరుగు దేశాలవారు లొంగిఉండాలని పీకింగ్ నాయకులు కోరుతున్నారనీ, ఇబ్బందులన్నిటికీ కారణం అదేనని శ్రీ రస్క్ అన్నారు.

ప్రస్తుత వాయువులక్రింద చైనా ప్రవర్తన హింసాయుతంగానూ, మొండిగానూ, ఆత్మదోరణితోనూ ఉందనీ, పరిస్థితిలో మార్పు వస్తుందనే ఆశ లేశమాత్రమేనని శ్రీ రస్క్ అన్నారు.

వెంకటరంగం శెట్టి విద్యాసేవ రజతోత్సవ సభలో అభినందన

మద్రాసు, ఏప్రిల్ 16: శ్రీ ఎ. వెంకట రంగంశెట్టిగారి 25 సంవత్సరాల సేవ ముగిసిన సందర్భమున ఎస్. కె. పి. డి. బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల సంఘం గత గురువారం రజతోత్సవం వైభవంగా జరిపారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీ శ్రీ ఎస్. బాలసుబ్రహ్మణ్యశెట్టి సభకు అధ్యక్షత వహించారు.

ప్రధానోపాధ్యాయులు శ్రీ రామకృష్ణ స్వాగతం చెప్పారు. సోదర ఉపాధ్యాయులు వలువురు శ్రీ వెంకటరంగంశెట్టి సేవావ్రతాయణతను కొనియాడారు. ఈ సందర్భమున శెట్టిగారిని పుష్పమాలాలంకృతులుచేసి కానుకలు సమర్పించారు. పద్య రత్నములు చదివారు. సన్మానమునకు శ్రీ శెట్టిగారు ఉచిత రీతిన సమాధానమిచ్చారు.



సిండికేట్ బ్యాంక్ లిమిటెడ్

తేదీ 31 డిసెంబరు 1965 నాటి వ్యాపార వివరములు

మూల ధనము & అప్పు (దగ్గర రూపాయకు సరిచేయబడిన మొత్తం)	రు.
1. చెల్లించిన మూలధనము	99,72,556
2. రిజర్వుఫండు & ఇతర రిజర్వులు	1,00,00,000
3. డిపాజిట్లు మరియు యితర ఖాతాలు	59,11,12,449
4. ఇతర బ్యాంకింగు కంపెనీలు ఏజెంట్లు వగైరాలనుండి పొందిన అప్పులు	2,58,44,704
5. చెల్లించవలసిన బిల్లులు	82,91,559
6. వెనుకవైపున తెలిపిన ప్రకారం వసూలు రావలసిన బిల్లులు	4,89,82,355
7. ఇతర అప్పులు	2,41,78,320
8. వెనుకవైపున తెలిపినట్లు అంగీకారములు, ఎండార్సుమెంట్లు, యితర బాధ్యతలు	7,35,76,748
9. వన్నులు, బోనస్, మరియు స్టాట్యుటరీ రిజర్వు ఫండుకు మార్పుదల తరువాత లాభములు	16,33,003
	79,15,91,694

స్థిర, చరాస్తులు (దగ్గర రూపాయకు సరిచేయబడిన మొత్తం)	రు.
1. రొకము	5,71,13,296
2. ఇతర బ్యాంకులలోగల నిల్వలు	1,75,77,347
3 కాల్ మరియు షార్ట్ నోటీస్ డబ్బు	4,50,000
4. అసలు విలువకు పెట్టుబడులు	18,94,30,051
5. అడ్వాన్సులు	37,25,37,620
6. రావలసిన బిల్లుల మొత్తములు	4,89,82,355
7. అంగీకారము, ఎండార్సుమెంటు మరియు ఇతర బాధ్యతలద్వారా ఖాతాదారులనుండి వసూలు కావలసిన మొత్తములు	7,35,76,749
8. భవనములు వగైరాల విలువలు	62,03,000
9. ఫర్నిచరు, ఫిట్టింగులు వగైరాల విలువలు	41,00,000
10. ఇతర రాబడులు	2,33,71,776
11. బ్యాంకులోలేని రాబడులు	2,49,500
	79,15,91,694

ఈక్రింది కేంద్రాల్లో ప్రతిప్రేక్షకునికి పరమానందం కలిగిస్తున్న చిత్రం!

విజయవాడ.....శ్రీరామా
విజయనగరం..న్యూపూర్ణా
విశాఖపట్నం..చిత్రాలయ
కాకినాడ.....పద్మనాభా
రాజమండ్రి....కృష్ణా
అమలాపురం..లీలామహాల్
ఏలూరు.....షామహాల్
భీమవరం.....మారుతి
మచిలీపట్నం..దుర్గామహాల్
గుడివాడ.....వెంకటేశ్వర
తెనాలి.....అలంకార్
గుంటూరు.....శేషమహాల్
బీరాల.....గోపాలకృష్ణ
ఒంగోలు.....జయలక్ష్మి
నెల్లూరు.....వినాయక్
కర్నూలు.....సాయిబాబా
కడప.....రహత్
అనంతపురం..శ్రీకంఠం
బళ్ళారి.....ముబారక్
తిరుపతి....మహావీర్

హైదరాబాద్..సాగర్
సికిందరాబాద్..అంజలి
వరంగల్.. లక్ష్మి
బెంగుళూరు {మినర్వా / గోపాల్}
బీజాపూర్..శ్రీకృష్ణా
శ్రీకాకుళం.....శ్రీరామకృష్ణ
తణుకు .. వెంకటేశ్వర

శ్రీ దేవి ప్రొడక్షన్స్ వారి...

పరమానందయ్య శిష్యులకథ

పూర్ణా రిలీజ్
NAVRANG.

ఆచార్య పి.వి.శివబ్రహ్మం కూర్పు: బి.గోపాలరావు ఛాయ: సి.నాగేశ్వరరావు కళ: వాలి.
దర్శకత్వం: సి.పుల్లయ్య సంగీతం: ఘంటసాల నిర్మాత: బోటు సుబ్బారావు.



అవును- ఫిలిప్స్

లైటింగ్ ఏర్పాటు చేసుకొంటేసరి

గరిష్ఠ పరిమాణంలో మీకు కాంతి లభించాలంటే లైటింగ్ పరికరాలన్నీ సరిగా పనిచేయాలి. ఫిలిప్స్ లైటింగ్ సామగ్రి ప్రతిదీ అలా పనిచేసేలాగా అంతర్జాతీయ ప్రమాణాలకు మించిన ప్రమాణంలో తయారుచేయబడ్డాయి. లైటింగ్ సామగ్రిని ఉపయోగించే దానినిబట్టే మన్నిక, బాగా పనిచేయడం, ఆధారపడి వుంటుంది. ఫిలిప్స్ పరికరాలకు మామూలు వాడకంలో అవి తట్టుకోవలసిన దానికంటే కఠినమైన పరీక్షకు గురిచేస్తారు. అందువల్లనే ఫిలిప్స్ లైటింగ్ సామగ్రి ఎక్కువ కాలం సమర్థంగా తక్కువ ఖర్చుతో పనిచేస్తుంది.

ఫిలిప్స్‌వారి అనేక 'ఇండస్ట్రియల్' పరికరాల్లో ఇవి కొన్ని:

చివరకు మితవ్యయానికి
ఫిలిప్స్‌నే కోరండి
PHILIPS

జ్ఞాపకం వుంచుకోండి—మంచి బల్బులు ఉపయోగిస్తేనేగాని మంచి లైటింగ్ సామగ్రి బాగా పనిచేయదు. అందుకనే ఫిలిప్స్ TL బల్బులు కావాలని అడగండి. దాని ఫ్లోరోసెంటు పూత అంతటా సమంగా ఉండేలా సూక్ష్మపరీక్షలు చేయబడ్డాయి. కనుక చిరకాలం మంచివెలుతురునిస్తాయి.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at the Andhra Patrika Press, 6&7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad, Phone: Madras: 29766, 29767 & 21747; Hyderabad: 42703.